కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ : సోమవారం 2 సెప్టెంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 150, పేజీలు 7, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

దేశంలో 10 శాతం పెరిగిన
## జీఎస్టీ వసూళ్లు




2

దక్షిణ మధ్య రైల్వేలో
## 40 రైళ్ల రద్దు

తెలుగు రాష్ట్రాల్లో భారీ వర్షాలు
పెద్ద ఎత్తున రైళ్లను రద్దు చేసిన దక్షిణ మధ్య రైల్వే



2



# రాజకీయాల్లోనూ... క్యాస్టింగ్ కౌచ్

చిత్ర పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై జస్టిస్ హేమ కమిటీ నివేదిక
కేరళ కాంగ్రెస్‌లో పరిస్థితి సినీ పరిశ్రమ 'కాస్టింగ్ కౌ'లా ఉందన్న కాంగ్రెస్ నేత సిమి రోజ్‌బెల్ జాన్
చాలామంది తమ బాధలను పంచుకున్నారు
తన వద్ద ఆధారాలు ఉన్నాయన్న మహిళ నేత
రోజ్‌బెల్ జాన్‌పై పార్టీ అధిష్టానానికి మహిళా నేతల ఫిర్యాదు

కేరళ సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్) మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళలపై లైంగిక వేధింపుల ఆరోపణలకు సంబంధించి హేమా కమిటీ నివేదిక సంచలనం సృష్టిస్తోంది. ఆ నివేదిక వచ్చిన తరుణంలో కాంగ్రెస్ నాయకురాలి ప్రకటన చర్చినీయాంశ మైంది. మలయాళ చిత్ర పరిశ్రమలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై జస్టిస్ హేమ కమిటీ ఇచ్చిన నివేదిక మాలీవుడ్ ను కుదిపేస్తుంది. ఈ కమిటీ ఏర్పడిన తర్వాత ఎంతోమంది నటీమణులు మీడియా ముందుకు వచ్చి తమకు ఎదురైన చేదు అనుభవాలు, వారి ఆవేదన పంచుకుంటున్నారు. ఈ పరిణామాల వేళ కేరళకు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకురాలు చేసిన వ్యాఖ్యలు సంచలనం సృష్టిస్తున్నాయి. 'క్యాస్టింగ్ కౌచ్' అనేది సినీ ఇండస్ట్రీకే పరిమితం ..మిగతా 2లో



ఎన్నడూ చూడని విధ్వంసం...
# ఆగమైన బతుకులు



## తెలుగు రాష్ట్రాలలో ఆస్తికన్నా ప్రాణాల రక్షణకే ప్రాధాన్యత

## జనజీవనం అస్తవ్యస్తం

తెలంగాణలో 9 మంది మృతి
250 మందిని కాపాడిన అత్యవసర సిబ్బంది
తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు
పొంగి పొర్లుతున్న వాగులు వంకలు

హైదరాబాద్ సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్) భారీ వర్షాలు, వరదల కారణంగా ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంట వరకు రాష్ట్రంలో 9 మంది మృతి చెందినట్లు రెవెన్యూశాఖ మంత్రి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు. వరంగల్‌లో ఐదుగురు మృతి చెందగా, సూర్యాపేట జిల్లాలో ఇద్దరు, ఖమ్మం జిల్లాలో ఇద్దరు మృతి చెందారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో కురిసిన భారీ వర్షాలకు అత్యధికంగా ఐదుగురు మృతి చెందారు. సింగరేణి మండలం గేట్ కారేపల్లి గంగారం తండాకు చెందిన తండ్రీ కుమార్తె వరద ప్రవాహంలో కొట్టుకు పోయారు. ఆయన కుమార్తె అశ్విని వ్యవసాయ శాస్త్ర వేత్తగా రాయ్‌పూర్‌లో విధులు నిర్వహిస్తోంది. తండ్రితో కలిసి కారులో హైదరాబాద్ ..మిగతా 2లో

### క్షేత్ర స్థాయిలో... కలెక్టర్లు పర్యటించాలి



2

24 గంటలు అందుబాటులో ఉండాలని ఆదేశం
పాఠశాలలకు సెలవు, ప్రభుత్వ ఉద్యోగుల సెలవుల రద్దు
వర్షాలపై సీఎం రేవంత్ అత్యవసర సమీక్ష




### 30 ఏండ్లలో విజయవాడలో రికార్డు స్థాయి వర్షం

పలు ప్రాంతాలలో పర్యటించిన మంత్రి నారాయణ 2

రాష్ట్రం అతలా కుతలం అయినా...
## అందరినీ ఆదుకుంటాం

సాధారణ పరిస్థితులు నెలకొనేవరకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు
విపత్తు నిర్వహణ కార్యాలయంలో అధికారులతో సమీక్ష
తప్పుడు ప్రచారాలపై చర్యలు : సీఎం

విజయవాడ సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్) వర్షాల వల్ల నష్టపోయిన ప్రతి ఒక్కరినీ ఆదుకుంటామని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తుపాను తీరం దాటిన చోట కంటే ఇతర చోట్ల ఎక్కువ వర్షాలు కురిశాయన్నారు. కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ఎక్కువగా వర్షాలు పడ్డాయన్న సీఎం జలాశయాలన్నీ దాదాపు నిండిపోయాయని వెల్లడించారు. వాగులు, చెరువులకు నీరు వెళ్లే దారిలో సత్వర క్లియరెన్స్ చర్యలు చేపడుతున్నామని తెలిపారు. సాధారణ పరిస్థితులు నెలకొనేవరకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడుతున్నామని ..మిగతా 2లో



## 62,644 హెక్టార్లలో నీట మునిగిన వరిపంట



100 పునరావాస కేంద్రాలు
17 స్పెషల్ టీంలు
హెలికాప్టర్లు సిద్ధం
వరుస సమీక్షలు, క్షేత్రస్థాయి పర్యటనలతో బిజీగా ఉన్న మంత్రులు

అమరావతి సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్) రాష్ట్రంలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సహాయక చర్యలపై మంత్రులు వరుస సమీక్షలు నిర్వహిస్తున్నారు. అలాగే వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తూ బిజీబిజీగా గడుపుతున్నారు. భారీ వర్షాల కారణంగా విపత్తు నిర్వహణ సంస్థ కార్యాలయంలో వరద పరిస్థితిని హోం మంత్రి అనిత సమీక్షించారు. ఎన్టీఆర్, కృష్ణా, బాపట్ల, గుంటూరు, పల్నాడు జిల్లాల్లో అధిక వర్షాల కారణంగా ఇంత వరకు 100 పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆమె వెల్లడించారు. ఈ ప్రాంతాల్లోని 294 గ్రామాలకు చెందిన 13,227 ..మిగతా 2లో

వరద బాధితులకు
## నిత్యావసరాలు



బోటులో వెళ్లి వరద ప్రాంతాలను పరిశీలించిన చంద్రబాబు

25 కిలోల బియ్యం, నూనె, ఉల్లిగడ్డలు
ఏపీ సర్కార్ కీలక నిర్ణయం 2

కోర్టుల్లో వాయిదాల
## సంస్కృతి మారాలి

రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము



న్యూఢిల్లీ సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్) సత్వర న్యాయం అందించాలంటే కోర్టుల్లో వాయిదాల సంస్కృతి మారాల్సిన అవసరం ఉందని రాష్ట్ర పతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. పెండింగు కేసులు భారీ స్థాయిలో పెరిగిపోవడం అతిపెద్ద సవాల్ అన్నారు. జిల్లా న్యాయవ్యవస్థ జాతీయ సదస్సులో ప్రసంగించిన ఆమె.. న్యాయాన్ని రక్షించాల్సిన బాధ్యత దేశంలోని న్యాయమూర్తు లందరిపై ఉందన్నారు. "కొన్ని సందర్భాల్లో పలుకుబడి ఉన్న వ్యక్తులు నేరం చేసిన తర్వాత నిర్భయంగా, స్వేచ్ఛగా తిరుగుతుండటం బాధాకరం. ఆ నేరాల్లో బాధితులు మాత్రం తామే నేరం చేసినట్లు భయంతో బిక్కుబిక్కు మంటూ జీవనం సాగిస్తున్నారు. మరోవైపు.. కోర్టులకు హాజరు కావడమనేది సామాన్యులపై ఒత్తిడి పెంచుతుంది. కోర్టుల్లో వాయిదాల పద్ధతిని మార్చేందుకు ..మిగతా 2లో

బంగ్లాదేశ్‌లో హిందువులను
## శత్రువులుగా చూస్తున్నారు


హిందూ ఉపాధ్యాయుల బలవంతపు రాజీనామాలు
టార్గెట్ చేసిన ఆందోళనకారులు




బంగ్లాదేశ్ సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్) బంగ్లాదేశ్‌లో సంక్షోభం ఇంకా కొనసాగుతోంది. ఆపద్ధర్మ ప్రధానిగా మహమ్మద్ యూనస్ బాధ్యతలు చేపట్టినా పెద్దగా మార్పు ఏమీ రాలేదు. హిందువులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నారు. ఈ దాడులను భారత్ తీవ్రంగా ఖండించింది. అటు మహమ్మద్ యూనస్ కూడా వెంటనే ఈ దాడులు ఆపేయాలని పిలుపునిచ్చారు. అయితే, హిందూ టీచర్స్‌ని టార్గెట్‌గా చేసుకుంటున్నారు ..మిగతా 2లో

## బెంగాల్‌లో ఆగని లైంగిక వేధింపులు

ఈసారి మైనర్ బాలికతో పాటు నర్సుకు వేధింపులు
ఉత్తర 24 పరగణాస్, బీర్భూమ్‌లో ఘటన




2

త్వరలో వందే భారత్
## స్లీపర్ కోచ్‌లు

రోజుకు 13 లక్షల మందికి భోజనాలను వడ్డిస్తున్న రైల్వే
కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్
వందే భారత్ స్లీపర్ కోచ్ ప్రొటోటైప్ వెర్షన్ ఆవిష్కరణ



బెంగళూరు సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్) కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ ఆదివారం వందే భారత్ స్లీపర్ కోచ్ ప్రొటోటైప్ వెర్షన్‌ను ఆవిష్కరించారు. బెంగళూరులోని భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్ (బీఈఎంఎల్ ) ఫెసిలిటీలో వీటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేభారత్ చైర్ కార్ విజయం తర్వాత వందే భారత్ స్లీపర్ కోచ్‌ల కోసం ..మిగతా 2లో

# 30 ఏండ్లలో విజయవాడలో రికార్డు స్థాయి వర్షం

**పలు ప్రాంతాలలో పర్యటించిన మంత్రి నారాయణ**

**విజయవాడ సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్)** ఏపీలో రెండు రోజులుగా కురుస్తున్న కుండపోత వర్షాలకు విజయవాడ నగరం తడిసిముద్దయింది. శనివారం రాత్రి నుంచి రికార్డు స్థాయి వర్షపాతం నమోదైంది. 30 ఏండ్లలో ఎన్నడూ లేనంతగా ఒక్కరోజే 29 సెం.మీ. వర్షపాతం పడింది. భారీ వర్షాల కారణంగా రోడ్లన్నీ జలమయమైపోయాయి. సింగ్‌నగర్, పైపుల రోడ్డు, సుందరయ్య నగర్, కండ్రిగ, రాజీవ్‌నగర్ తదితర ప్రాంతాలన్నీ వరద నీటితో నిండిపోయాయి. ఆటో నగర్ నుంచి బెంజి సర్కిల్ వరకు, విజయవాడ శివారు కండ్రిగ దగ్గర రహదారిపై భారీగా వరద ప్రవహిస్తోంది. దీంతో విజయవాడ, నూజివీడు మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. జలమయమయ్యాయి. భారీ వర్షాలకు ఇంద్రకీలాద్రి దగ్గర కొండచరియలు విరిగిపడుతున్నాయి. బండరాళ్లు పడుతుండటంతో ఎన్‌హెచ్16 రహదారిని మూసివేశారు. కృష్ణా జిల్లా ఘంటసాల మండలం లంకపల్లిలో బుడమేరు వాగు ఉప్పొంగింది. వంతెనపై నుంచి వరద నీరు ప్రవహిస్తుండటంతో పలు కాలనీల్లో 5 అడుగుల మేర నీరు నిలిచిపోయింది. దీంతో ఆహారం, మంచి నీళ్లు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. కాగా, విజయవాడలోని మొగల్రాజపురంలో కొండచరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య ఐదుకు చేరింది. ఈ నేపథ్యంలో కొండచరియలు విరిగిపడిన ప్రాంతాన్ని మంత్రి నారాయణ ఆదివారం ఉదయం పరిశీలించారు. ప్రమాదంలో ఐదుగురు మృతి చెందడం బాధాకరమని మంత్రి నారాయణ విచారం వ్యక్తంచేశారు. ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రమాదాల నివారణకు కార్యాచరణ రూపొందిస్తామని పేర్కొన్నారు.

## వరద బాధితులకు నిత్యావసరాలు

**విజయవాడ సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** భారీ వర్షాలతో రాష్ట్రం అతలాకుతలమైందని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. అసాధారణ వర్షాల వల్లే ముంపు ప్రాంతాలు పెరిగాయని తెలిపారు. వత్సవాయిలో 32 సెం.మీ.వర్షపాతం నమోదైందని తెలిపారు. భారీ వర్షాలపై చంద్రబాబు సమీక్షించారు. జాతీయ రహదారులు కూడా మునిగిపోయే పరిస్థితి వచ్చిందని చంద్రబాబు అన్నారు. దురదృష్టవశాత్తూ 9 మంది చెందారని, ఒకరు గల్లంత య్యారని పేర్కొన్నారు. ప్రాణ నష్టాన్ని తగ్గించేందుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. రిజర్వాయర్లు అన్ని నిండిపోయాయని.. వీటీపీఎస్‌లో విద్యుదుత్పత్తి నిలిచిపోయిందన్నారు. భారీగా పంట నష్టం జరిగిందని, రోడ్లు దెబ్బతిన్నాయని చెప్పారు. రెండు హెలి కాప్టర్లు, భారీగా బోట్లు అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. పరిస్థితిని సమీక్షిస్తున్నామని చెప్పారు. భారీ వర్షాలు, వరదలను ప్రజలు కూడా అర్థం చేసుకోవాలని చంద్రబాబు అన్నారు. సహాయక చర్యల్లో ప్రజలు భాగస్వామ్యం కావాలని సూచించారు. 107 క్యాంపులు పెట్టామని, 17 వేల మందిని తరలించామని అన్నారు. ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. వరద ముంపు ప్రాంతాలకు బోట్లు పంపించామని అన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం పెరగకుండా ఎక్కడికక్కడ ఏర్పాట్లు చేశామని పేర్కొన్నారు. వరద బాధితులకు రూ.25 కేజీల బియ్యం, కేజీ పంచదార, ఆయిల్, ఉల్లి, బంగాళాదుంపలు ఇవ్వాలని నిర్ణయిం చామని తెలిపారు. మత్స్యకారులకు అదనంగా 25 కేజీల బియ్యం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల విజయ వాడకు ఈ పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి అంశాన్ని సున్నితంగా తీసుకుంటామని తెలిపారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామన్నారు. పాఠశాలలకు సెలవు ప్రకటిం చామని తెలిపారు.

## బెంగాల్‌లో ఆగని లైంగిక వేధింపులు

**కోల్‌కతా సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్)** పశ్చిమ బెంగాల్‌లోని ఆర్‌జీకార్ మెడికల్ కాలేజీలో వైద్యురాలిపై అత్యాచారం, హత్య కేసు ఇంకా ముగియక ముందే ఉత్తర 24 పరగణాస్‌లో మైనర్‌బాలికపై వేధింపుల ఘటన వెలుగు చూసింది. ఈఘటనతో ఆగ్రహించిన స్థానికులు నిందితుడి ఇంటిపై, అతని బంధువుల దుకాణంపై దాడి చేశారు. పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్‌ను ప్రభుత్వం రంగంలోకి దించింది. ఇదే సమయంలో బీర్భూమ్ జిల్లాలోని ఓ ఆస్పత్రిలో నర్సుపై వేధింపులకు పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. మీడియాకు అందిన వివరాల ప్రకారం నార్త్ 24 పరగణాస్‌లోని రాజ్‌బరీ ప్రాంతంలో తొమ్మిదేళ్ల బాలికపై ఒక వ్యక్తి లైంగిక వేధింపులకు పాల్పడ్డాడు. ఈ విషయం తెలియగానే స్థానికులు నిరసనకు దిగారు. పరిస్థితిని అదుపు చేసేందుకు ఆర్ ఏఎఫ్ బలగాలు రంగంలోకి దిగాయి. ఈ సమయంలో టియర్ గ్యాస్ షెల్స్ కూడా ప్రయోగించారు. నిందితుడు తమ గ్రామానికి చెందిన వాడని బాధితురాలి తండ్రి తెలిపారు. అతను ఇలా చేస్తాడని తాను ఊహించ లేదన్నారు. తన కుమార్తెకు తొమ్మిదేళ్లు. ఆమె ఇంటి నుండి మా దుకాణానికి వచ్చింది. ఆ సమయంలో నిందితుడు ఆమెను లైంగికంగా వేధించాడు. అతనికి కఠిన శిక్ష వేయాలని డిమాండ్ చేస్తున్నానని అన్నారు. మరో ఘటనలో బీర్భూమ్ జిల్లాలోని ఇల్లంబజార్ ప్రాంతంలోని ఓ ఆస్పత్రిలో నర్సుపై వేధింపులకు పాల్పడిన ఘటన వెలుగులోకి వచ్చింది. తన డ్యూటీలో భాగంగా ఆమె రోగులను పరీక్షిస్తుండగా, ఓ రోగి ఆమెను అనుచితంగా తాకాడని ఆ నర్సు ఆరోపించింది. దీనిని ఆమె వ్యతిరేకించడంతో నిందితుడు ఆ నర్సును దుర్భాషలాడాడు. నర్సు ఫిర్యాదు మేరకు పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు.

## బంగ్లాదేశ్‌లో హిందువులను శత్రువులుగా చూస్తున్నారు

మొదటి పేజీ తరువాయి...

ఆందోళనకారులు. తక్షణమే వాళ్లు రాజీనామా చేయాలంటూ పట్టుబట్టారు. ఫలితంగా దాదాపు 49 మంది ఉపాధ్యాయులు అప్పటికప్పుడు రిజైన్ చేయాల్సి వచ్చింది. వెంటనే వాళ్ల రాజీనామా లేఖని సమర్పించారు. ఇది అనధికారికంగా తెలిసిన లెక్క మాత్రమే. నిజానికి ఇంత కన్నా ఎక్కువ మందే రాజీనామా చేసినట్టు సమాచారం. బంగ్లాదేశ్‌లో ఎంతో ఫేమస్ అయిన బకేర్‌గంజ్ గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపల్ శుక్లా రాణి హల్దేర్ రిజైన్ చేయడం సంచలనమైంది. ఆమె ఆఫీస్ ముందు ఆందోళనకారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. వెంటనే రాజీనామా చేయాలని పట్టుబట్టారు. ఫలితంగా ఆమె వెంటనే విధుల నుంచి తప్పుకున్నారు. ఓ తెల్ల కాగితంపైన I Resign అని రాసి సంతకం పెట్టారు. ఆ ఫొటో సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఆగస్టు 18వ తేదీన ఇదే విధంగా పలు కాలేజ్‌ల ఎదుట ఆందోళనలు జరిగాయి. అక్కడి లెక్చరర్‌లూ రాజీనామా చేయాల్సి వచ్చింది. ఈ పరిస్థితుల్లో బంగ్లాదేశ్ నుంచి పారిపోవడం తప్పించి మరే గత్యంతరమూ లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు హిందూ ఉపాధ్యాయులు. ఒత్తిడి చేసి విధుల నుంచి తప్పిస్తున్నారని అంటున్నారు. అంతే కాదు. హిందువులు కనిపిస్తేనే శత్రువులుగా చూస్తున్నారని చెబుతున్నారు. ప్రస్తుత పరిస్థితులు ఏమీ బాగోలేవని, ఏం చేయాలో అర్థం కావడం లేదని వివరిస్తున్నారు. ఈ సంక్షోభంపై బంగ్లాదేశ్ రచయిత్రి తస్లీమా నస్రీన్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. మైనార్టీల హక్కులను కాపాడడంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు.

## కోర్టుల్లో వాయిదాల సంస్కృతి మారాలి

మొదటి పేజీ తరువాయి...

అన్ని విధాలా కృషి చేయాలి. న్యాయాన్ని రక్షించాల్సిన బాధ్యత అందరిపై ఉంది" అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు. న్యాయవ్యవస్థలో మహిళా అధికారుల సంఖ్య పెరగడంపై హర్షం వ్యక్తం చేశారు. దిల్లీలోని భారత్ మండపంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్, న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘవాల్‌లు హాజరయ్యారు. మరోవైపు ముందురోజు ఇదే సదస్సులో పాల్గొన్న ప్రధాని నరేంద్ర మోదీ.. మహిళలపై జరిగే నేరాల్లో బాధితులకు సత్వరం న్యాయం లభించాలని, అప్పుడే వారికి భద్రతపై భరోసా లభిస్తుందని ఉద్ఘాటించారు. ఈ క్రమంలోనే 2019లో ఫాస్ట్‌ట్రాక్ కోర్టుల పథకాన్ని తీసుకువచ్చామని ప్రధాని మోదీ గుర్తుచేశారు.

# ఎన్నడూ చూడని విధ్వంసం... ఆగమైన బతుకులు

## జనజీవనం అస్తవ్యస్తం

మొదటి పేజీ తరువాయి...

బయలుదేరగా మార్గమధ్యలో వరదలో చిక్కుకుపోయి కొట్టుకుపోయాపరు. వరంగల్ జిల్లా దుగ్గొండి మండలంలో మందపల్లికి చెందిన భిక్షాటన చేసుకొనే వృద్ధురాలు మరణించింది. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి పశువులను మోతకు తీసుకెళ్లి వస్తుండగా వరద ప్రవాహానికి కొట్టుకుపోయి మృతి చెందాడు. పరకాల గ్రామానికి చెందిన మరో వ్యక్తి చెరువులో చేపల వేటకు వెళ్లి గల్లంతై చివరికి శవంగా బయటకు వచ్చాడు. మరోవైపు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలంలోని నాయకన్ గూడెంలో పాలేరు వాగులో దంపతులు వరదనీటిలో కొట్టుకుపోయి చనిపోయారు. పాలేరు అలుగు సమీపంలో ఉన్న సిమెంటు ఇటుకల తయారీ కర్మాగారంలో ఓ కుటుంబం నివసిస్తోంది. పాలేరు జలాశయానికి ఆదివారం తెల్లవారుజాము నుంచి వరద పోటెత్తడంతో షేక్ యాకుబ్, భార్య సైదాబి, కుమారుడు షరీఫ్ వరదల్లో చిక్కుకుపోయారు. వరద ఉద్ధృతి పెరగడంతో ప్రవాహంలో గల్లంతయ్యారు. కొట్టుకుపోతున్న షరీఫ్‌ను స్థానికులు, పోలీసులు కాపాడారు. ఉమ్మడి సూర్యాపేటజిల్లా కోదాడలో వరద నీటిలో రెండు మృతదేహాలు లభ్యమయ్యాయి. రాత్రి భారీ వర్షం కారణంగా కార్లు, ఆటోలు, ద్విచక్ర వాహనాలు కొట్టుకుపోయాయి. కొట్టుకుపోయిన ఓ కారులో రవి అనే వ్యక్తి మృతదేహం లభ్యమైంది. శ్రీనివాస నగర్‌కు చెందిన టీచర్ వెంకటేశ్వర్లు శనివారం రాత్రి బైకుపై ఇంటికి వెళ్తూ వరదలో గల్లంతయ్యారు. ఆయన మృతదేహం ఇవాళ వరద నీటిలో లభ్యమైంది.

**పెద్దపల్లి జిల్లాలో మల్యాల వాగులో ఇద్దరు గల్లంతు:** పెద్దపల్లి జిల్లాలో మల్యాల వాగులో ఇద్దరు గల్లంతు అయ్యారు. కాల్వశ్రీరాంపూర్ మండలం మల్యాల వద్ద వాగు దాటుతూ ఈ ఇద్దరు గల్లంతైయ్యారు. వాగులో కొట్టుకుపోతూ చెట్టుని ఒక యువకుడు పట్టుకున్నాడు. ఆ యువకుడిని కాపాడేందుకు స్థానికులు యత్నించారు. గల్లంతైన మరో యువకుడి కోసం రెస్క్యూ టీం గాలిస్తోంది. వాగులో గల్లంతైన వ్యక్తి మీర్జంపేట పంచాయతీ బిల్ కలెక్టర్.

**250 మందిని అగ్నిమాపక, విపత్తు నిర్వహణ:** ఉమ్మడి వరంగల్, నల్గొండ జిల్లాల్లో వరద సహాయక చర్యలు ప్రారంభమయ్యాయి. అగ్నిమాపక, విపత్తు నిర్వహణ సిబ్బంది సహాయక చర్యలు ముమ్మరం చేశారు. కోదాడలో ముంపు బాధితులను బోట్ల సాయంతో సిబ్బంది కాపాడారు. మహబూబాబాద్ జిల్లా సీతారాం తండాలో వరద బాధితులను అగ్నిమాపక సిబ్బంది కాపాడారు. పలు చోట్ల 250 మందిని అగ్నిమాపక, విపత్తు నిర్వహణ సిబ్బంది కాపాడారు.

## రాష్ట్రం అతలా కుతలం అయినా... అందరినీ ఆదుకుంటాం

మొదటి పేజీ తరువాయి...

స్పష్టం చేశారు. అమరావతి మునిగిందని వైఎస్సార్సీపీ దుష్ప్రచారం చేస్తోందని తెలిపారు. ఎడతెరిపిలేని వర్షాలతో వాగులు, వంకలు పొంగిపొర్లుతున్నాయని, ఈ విపత్కర పరిస్థితుల్లో ప్రజల ప్రాణాలు కాపాడటమే ప్రభుత్వ కర్తవ్యమని సీఎం నారా చంద్రబాబు నాయడు తెలిపారు. రాష్ట్రంలో భారీ వర్షాలు, వరద పరిస్థితుల నేపథ్యంలో విపత్తు నిర్వహణ కార్యాలయంలో అధికారులతో సీఎం సమీక్ష నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. కాజా టోల్‌గేట్, జగ్గయ్యపేటలో ముంపు ఎక్కువగా ఉందని చంద్రబాబు తెలిపారు. విజయవాడ, గుంటూరులో 37 సెంటీమీటర్ల వర్షం కురవడం అసాధారణమని, అందుకే ముంపు ప్రాంతాల సంఖ్య పెరిగిందని చెప్పారు. గుంటూరు, విజయవాడలో సహాయక చర్యలు చేపట్టానిమని పేర్కొన్నారు. రేపు విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నామని, ఆదేశాలు పాటించని ప్రైవేట్ విద్యాసంస్థలపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అధికారులతో ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తున్నామని సీఎం అన్నారు. వర్షాలు, వరదల్లో 9 మంది ప్రాణాలు కోల్పోయారని, ఒకరు గల్లంతయ్యారని తెలిపారు. కొండచరియలు పడటం, కారులో చనిపోవడం, వాగులో కారు కొట్టుకుపోయి ముగ్గురు చనిపోవడం బాధాకరమని అన్నారు. పులిచింతల నుంచి ప్రవాహం ఎక్కువగా వస్తోందని, ప్రకాశం బ్యారేజీకి 8.8 లక్షల క్యూసెక్కుల నీరు వస్తోందని అన్నారు బుడమేరు వల్ల వీటీపీఎస్‌లో విద్యుదుత్పత్తి ఆగిందని, ప్రకాశం బ్యారేజీ కింద పలు చోట్ల గట్లు బలహీనంగా ఉన్నాయని తెలిపారు. గట్లు బలహీనంగా ఉన్న చోట్ల ఇసుక బస్తాలు వేస్తున్నామని వెల్లడించారు. వారికి పరిహారం అందిస్తాం వర్షాల వల్ల పంటలు బాగా దెబ్బతిన్నాయని, రాష్ట్ర వ్యాప్తంగా 107 క్యాంపులు పెట్టామని, 17 వేల మందిని తరలించామని చంద్రబాబు అన్నారు. ప్రమాదాలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకున్నామని, వరద ముంపు ప్రాంతాలకు బోట్లు పంపించామని, ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ఎక్కడిక్కడ ఏర్పాట్లు చేశామని తెలిపారు. భవిష్యత్‌లో ఇలాంటి విపత్తులు రాకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజల ప్రాణాలు కాపాడటమే తమ తక్షణ కర్తవ్యమని అన్నారు. రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా సత్వర చర్యలు చేపడుతున్నామని అన్నారు. వరద ప్రాంతాల్లో బియ్యం, పప్పు, నూనె, పంచదార, కూరగాయలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. మత్స్యకారుల కుటుంబానికి 50 కిలోల బియ్యం ఇస్తున్నామని, సాధారణ పరిస్థితులు నెలకొనేవరకు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపడుతున్నామని అన్నారు. లక్ష హెక్టార్లలో పంటలు, 7 వేల హెక్టార్లలో ఉద్యానపంటలకు నష్టం జరిగిందని అన్నారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేస్తామని, పంటలు నష్టపోయిన వారికి పరిహారం అందిస్తామని సీఎం భరోసా కల్పించారు. వైఎస్సార్సీపీ దుష్ప్రచారం : అత్యవసర పరిస్థితి కోసం 8 బోట్లు, 2 హెలికాప్టర్లు సిద్ధంగా ఉంచామని చంద్రబాబు తెలిపారు. బుడమేరు వాగును కొల్లేరులో కలిపే పనులను గతప్రభుత్వం చేయలేదని, వైఎస్సార్సీపీ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వీటీపీఎస్ మునిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. 50 ఏళ్లుగా పడని వర్షాలు ఇప్పుడు పడ్డాయని, అమరావతి మునిగిందని వైఎస్సార్సీపీ దుష్ప్రచారం చేస్తోందని తెలిపారు. కొండవీటి వాగు వల్ల అమరావతికి ఎలాంటి ఇబ్బందీ లేదని వెల్లడించారు. అమరావతి ముంపు అంటూ తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## క్షేత్రస్థాయిలో కలెక్టర్లు పర్యటించాలి

హైదరాబాద్ సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్)రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలపై సీఎం రేవంత్ రెడ్డి అత్యవసర సమీక్ష నిర్వహించారు. సీనియర్ మంత్రులు భట్టి, ఉత్తమ్, పొంగులేటి, తుమ్మల, దామోదర రాజనర్సింహ, జూపల్లి తదితరులతో ఫోన్లో రివ్యూ చేసి సీఎం రేవంత్ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. సీఎస్, డీజీపీ, మున్సిపల్, కరెంట్, పంచాయతీ రాజ్, హైడ్రా, ఇరిగేషన్ అధికారులు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని టెలి కాన్ఫరెన్స్ లో ఆదేశించారు. జిల్లాల్లో కలెక్టర్లు, ఎస్పీలు, రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు 24 గంటలు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సీఎం ఆదేశించారు. అధికారులు సెలవులు పెట్టొద్దని, సెలవులు పెట్టిన వారు వెంటనే రద్దు చేసుకొని వెంటనే పనుల్లో నిమగ్నం కావాలని సీఎం ఆదేశించారు. అత్యవసర విభాగాల అధికారులు క్షేత్ర స్థాయిలో అంటూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని సీఎంఓ కార్యాలయానికి పంపాలని ఆదేశించారు. వరద ఎఫెక్ట్ ఏరియాల్లో తక్షణ సహాయం కోసం చర్యలు చేపట్టాలని సీఎం నిర్దేశించారు. అత్యవసర పని అనుకుంటే తప్ప ప్రజలు బయటకి రావొద్దని ప్రజలకు సీఎం రేవంత్ విజ్ఞప్తి చేశారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఏ అవసరం ఉన్నా అధికారులకు ఫోన్లో సమాచారం ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ సూచించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్థానికంగా ఉంటూ సహాయక కార్యక్రమాలు చేపట్టాలని సీఎం ఆదేశించారు. 24 గంటలు అలెర్ట్ గా ఉంటూ సహాయ కార్యక్రమాల్లో భాగంగా కావాలని సీఎం కాంగ్రెస్ కార్యకర్తలకు సూచించారు.

# 62,644 హెక్టార్లలో నీట మునిగిన వరిపంట

మొదటి పేజీ తరువాయి...

మందిని పునరావాస కేంద్రాలకు తరలించామని తెలిపారు. అత్యవసర వైద్యం కోసం 61 మెడికల్ క్యాంపులు నిర్వహిస్తున్నామన్నారు. పోలీస్, ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బెటాలియన్ల బృందాలు ముంపు ప్రాంతాల్లోని 600 మందిని రక్షించి సురక్షిత ప్రాంతాలకు తరలించాయని తెలిపారు. అలాగే 9 ఎస్డీఆర్ఎఫ్, 8 ఎన్డీఆర్ఎఫ్ మొత్తం 17 బృందాలు 7 జిల్లాల్లోని 22 ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టారని అనిత స్పష్టం చేశారు. ఎటువంటి అత్యవసర పరిస్థితులనైన ఎదుర్కొనేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. వరద ప్రాంతాల్లోకి వెళ్లేందుకు 5 బోట్లు , హెలికాప్టర్లు సిద్ధంగా ఉంచామన్నారు. వర్షాలు పూర్తిగా తగ్గిన తరువాత పంటనష్టంపై ఎన్యూమరేషన్ ప్రారంభిస్తామని స్పష్టం చేశారు. ప్రాథమిక సమాచారం ప్రకారం 14 జిల్లాల్లోని 62,644 హెక్టార్లలో వరిపంట నీట మునిగిందని మంత్రి తెలిపారు. 7218 హెక్టార్లలో ఉద్యాన వన పంటలు నీట మునిగాయన్నారు. రాయనపాడు రైల్వే స్టేషన్లో వరద నీరు చేరటంతో తమిళనాడు ఎక్స్ ప్రెస్ నిలిచిపోయిందని స్పష్టం చేశారు. అందులోని ప్రయాణికుల్ని గమ్యస్థానాలకు చేర్చేందుకు ఆర్టీసీ బస్సులు ఏర్పాటు చేశామన్నారు. చాలా ప్రాంతాల్లో ప్రాంతాల్లో వాగులు, వంకలు పొంగిపొర్లి ప్రవహిస్తున్నాయన్నారు. ప్రభుత్వం జారీ చేసే హెచ్చరికలు పాటించి ప్రజలు సురక్షితంగా ఉండాలని కోరుతున్నామని మంత్రి అనిత అన్నారు.

**ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా :** భారీ వర్షాలతో ముంపుకు గురైన ప్రాంతాల్లో మంత్రి నారా లోకేష్ పర్యటించారు. తాడేపల్లి టౌన్ నులకపేట క్వారీ ప్రాంతాన్ని పరిశీలించారు. ముంపు బారిన పడిన ఇళ్లను పరిశీలించారు. బాధితులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఇళ్లలో చేరిన నీటిని వీలైనంత త్వరగా తోడేందుకు చేసిన ఏర్పాట్ల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. రత్నాలచెరువు ప్రాంతంలోనూ ముంపు బాధిత ప్రాంతాలను లోకేష్ చూశారు. సహాయ పునరావస చర్యలపై సూచనలు : విజయవాడలో భారీ వర్షాలపై ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో మంత్రులు నారాయణ, కొల్లు రవీంద్ర , ఎంపీ కేశినేని చిన్ని, ఎమ్మెల్యేలు గద్దె, బోండాలు సమీక్షించారు. వివిధ శాఖల అధికారులతో తాజా పరిస్థితులపై చర్చించారు. సింగ్ నగర్, పైపుల రోడ్డు, జెఎన్ యూ ఆర్ ఎం తదితర పర్యటించి వచ్చిన మంత్రులు సహాయ పునరావస చర్యలపై సూచనలు చేశారు. గత రెండు దశాబ్దాల్లో లేని విధంగా రికార్డు స్థాయిలో వర్షం పడిందని, ప్రకాశం బ్యారేజీకి 7 లక్షల క్యూసెక్కులకు పైగా వరద వస్తోందని ప్రతి ఒక్క బాధితుడికి అండగా నిలుస్తుందని తెలిపారు. విజయవాడలో దాదాపు 29 సెంటి మీటర్ల వర్షం నమోదైందని, బుడమేరు వాగుకు వరద పెరగడంతో ఎక్కువమంది ఇబ్బంది పడుతున్నారని అన్నారు. విద్యుత్ పునరుద్ధరణకు మరో 48 – 72గంటలు : భారీ వర్షాలతో జరిగిన నష్టంపై విద్యుత్ శాఖ అధికారులతో మంత్రి గొట్టిపాటి రవి సమీక్ష నిర్వహించారు. వీటిపిఎస్ లోకి భారీగా వర్షపు నీరు చేరడంతో 2,500 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తికి అంతరాయం ఏర్పడిందని అధికారులు తెలిపారు. నీటిని తోడే పనులు నిర్విరామంగా సాగుతున్నాయని చెప్పారు. పోలవరం సైట్ నుంచి హై కెపాసిటీతో నీరు తోడే పంపులు తెప్పిస్తున్నట్లు అధికారులు వివరించారు. బొగ్గు తడిసిపోవడంతో విద్యుత్ ఉత్పత్తి పునరుద్ధరణకు మరో 48 గంటల నుంచి 72గంటల సమయం పడుతుందన్నారు. విజయవాడ పరిసరాల్లో విద్యుత్ అంతరాయంపై ఫిర్యాదులు వచ్చాయన్న మంత్రి రికార్డుస్థాయి వర్షంతో సబ్ స్టేషన్లు కూడా నీటమునిగాయని గుర్తుచేశారు. సమస్యలన్నీ పరిష్కరిస్తూ విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నట్లు మంత్రికి అధికారులు నివేదించారు. భారీ వర్షాలతో కొన్ని ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిపివేశామని, లేదంటే ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు. ఎగువన కురుస్తున్న వర్షాలకు నంద్యాల సమీపాన కుందునది, మద్దిలేరు వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కుందునది, మద్దిలేరు వాగులో నీటి ఉధృతిని రాష్ట్ర న్యాయ శాఖ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్.ఎం.డి. ఫరూక్ పరిశీలించారు. పెరుగుతున్న నీటి ప్రవాహంతో అప్రమత్తంగా ఉండాలని ఆయన తెలిపారు. అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఇదే ప్రవాహం కొనసాగి వరద నీరు వస్తే లోతట్టు ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వం అన్నివిధాల చర్యలు తీసుకుని ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చూస్తామన్నారు. రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో వ్యవసాయ శాఖ, మత్స్య శాఖ, పశుసంవర్ధక శాఖల కంట్రోల్ రూమ్‌లో మంత్రి అచ్చెన్నాయుడు సమీక్షించారు. రెండు రోజుల్లో అధిక వర్షాల కారణంగా రాష్ట్రంలో 4 పశువులు మృతి చెందాయని అధికారులు వెల్లడించారు. పశు నష్టం జరుగకుండా రైతులకు సూచనలు ఇవ్వాలని అచ్చెన్న ఆదేశించారు. పశు వైద్య అధికారులు రాష్ట్ర వ్యాప్తంగా అవసరమైన మందులతో సిద్ధంగా ఉండాలని మంత్రి స్పష్టంచేశారు.

**మృతుల కుటుంబాలకు రూ. 5 లక్షలు :** విజయవాడ మొగల్రాజపురం కొండ చరియలు విరిగిపోయిన ప్రాంతాన్ని పరిశీలించిన రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి పి. నారాయణ, విజయవాడ ఎంపీ కేసినేని చిన్ని, ఎమ్మెల్యే గద్దె రామ్మోహన్ రావు, వీఎంసీ కమిషనర్ ధ్యానచంద్ర పరిశీలించారు. ఏస్డీఆర్ఎఫ్ సిబ్బంది, సంబంధిత అధికారులతో మాట్లాడి చేపడుతున్న సహాయకు చర్యల గురించి తెలుసుకున్నారు. ఇప్పటికే ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయిన మృతుల కుటుంబాలకు 5 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా ప్రకటించామని మంత్రి నారాయణ తెలిపారు. ఇల్లు కోల్పోయిన వారికి ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు చేపడతామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు.

# రాజకీయాల్లోనూ క్యాస్టింగ్ కౌచ్

మొదటి పేజీ తరువాయి...

కాలేదని, రాజకీయాల్లోనూ ఈ విపరీత పోకడ ఉందని ఆరోపించారు. కేరళ కాంగ్రెస్ పార్టీలో క్యాస్టింగ్ కౌచ్ తరహా పరిస్థితులు ఉన్నాయంటు సీనియర్ నాయకురాలు సిమీ రోజ్ వెల్ జాన్ తీవ్ర ఆరోపణలు చేశారు. సిమి రోజ్‌బెల్ జాన్ ఆరోపణలపై రాష్ట్ర మహిళా కాంగ్రెస్ అధిష్టానానికి ఫిర్యాదు చేసింది. మీడియాతో ఆమె మాట్లాడుతూ చాలా మంది తమ చేదు అనుభవాల గురించి నాతో కథనాలను పంచుకున్నారు. తన వద్ద ఆధారాలు ఉన్నాయని, సరైన సమయం వచ్చినప్పుడు బయటపెడతానని చెప్పింది. కాంగ్రెస్ పార్టీలో చాలా మంది మహిళలు పురుష నేతల నుంచి అభ్యంతరకర ప్రవర్తనను ఎదుర్కొంటున్నారని తెలిపారు. మహిళా నేతల పట్ల పదవుల ఆశ జూపి కొందరు సీనియర్ నేతలు వారి పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తున్నారని రోజ్ బెల్ ఆరోపించారు. అంతేకాకుండా నాయకత్వంతో సన్నిహిత సంబంధాలు ఉన్నవారికే అవకాశాలు లభిస్తున్నాయని, తద్వారా కేరళ కాంగ్రెస్ విభాగంలో ఉన్నత స్థానాల్లో అర్హత లేని కొందరు మహిళలు ఉన్నారని అన్నారు. అయితే ఆమె ఆరోపణలు పార్టీలో అంతర్గత విభేదాలకు దారితీశాయి. ఆమెపై రాష్ట్ర మహిళా కాంగ్రెస్ విభాగం పార్టీ హైకమాండ్‌కు ఫిర్యాదు చేసింది.

## దేశంలో 10 శాతం... పెరిగిన జీఎస్టీ వసూళ్లు

**న్యూఢిల్లీ సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్)** దేశంలో గత నెలకు సంబంధించిన వస్తు, సేవల పన్ను వసూళ్ల వివరాలను కేంద్రం వెల్లడించింది. ఆగస్టు మాసానికి రూ.1.75 లక్షల కోట్లు వసూళ్లు జరిగినట్లు పేర్కొంది. గతేడాది ఇదే నెలలో రూ.1.59 లక్షల కోట్ల వసూళ్లు నమోదవ్వగా అప్పటితో పోలిస్తే ఈసారి 10 శాతం మేర పెరగడం గమనార్హం. జులై మాసంలో రూ.1.82లక్షల కోట్ల మేర జీఎస్టీ వసూళ్లు వచ్చాయని తెలిపింది. ఆగస్టులో దేశీయ వ్యాపార కార్యకలాపాల ద్వారా స్థూల జీఎస్‌టీ వసూళ్లు 9.2శాతం పెరిగి రూ.1.25 లక్షల కోట్లకు చేరాయి. దిగుమతుల ద్వారా జీఎస్‌టీ ఆదాయం 12.1శాతం మేర పెరగడంతో రూ.49,976 కోట్లకు చేరింది. ఆగస్టులో రూ.24,460 కోట్ల విలువైన రీఫండ్‌లు జారీ అయ్యాయనీ, గతేడాదితో పోలిస్తే ఇది 38 శాతం పెరుగుదల నమోదైనట్లు పేర్కొంది.

## దక్షిణ మధ్య రైల్వేలో 40 రైళ్ల రద్దు

**విజయవాడ సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్)** తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో వాయుగుండం ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాలకు వాగులు వంకలు ఒప్పొంగి ప్రవహిస్తున్నాయి. వరదల నేపథ్యంలో రైళ్ల రాకపోలపై తీవ్ర ప్రభావం చూపుతున్నది. మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలం తాళ్లపూసపల్లి, ఇంటికన్నె మధ్య రైల్వేట్రాక్ కింద మట్టి కోతకు గురైంది. పట్టాల కింద నుంచి భారీగా వరద ప్రవహిస్తున్నది. ఈ క్రమంలో ఆ మార్గంలో అధికారులు రైళ్ల రాకపోకలను నిలిపివేశారు. వర్షాల నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే పరిధిలో దాదాపు 40 రైళ్లు వరకు రద్దయ్యాయి. అదే సమయంలో పెద్ద ఎత్తున రైళ్లను అధికారులు దారి మళ్లించారు. సికింద్రాబాద్–విశాఖపట్నం (12728) గోదావరి ఎక్స్‌ప్రెస్‌ను కొండపల్లి రైల్వేస్టేషన్‌లో నిలిపివేశారు. ప్రయాణికులను రాయన్‌పాడు నుంచి విజయవాడ స్టేషన్‌కు తరలించారు. అక్కడి నుంచి ప్రత్యేక రైలులో విశాఖపట్నానికి ప్రయాణికులను తరలించేందుకు అధికారులు ఏర్పాట్లు చేశారు.

## త్వరలో వందే భారత్ స్లీపర్ కోచ్‌లు

మొదటి పేజీ తరువాయి...

చాలా శ్రమించామన్నారు. కొత్త రైలు రూపకల్పన చాలా క్లిష్టమైన పని అని, వందే భారత్ స్లీపర్ కార్లలో అనేక కొత్త ఫీచర్లను ప్రవేశపెట్టినట్లు మంత్రి తెలిపారు. వీటి తయారీ ఇటీవలే పూర్తయిందని, పది రోజుల పాటు కఠిన పరీక్షలు, ట్రయల్ రన్స్ నిర్వహిస్తామని వైష్ణవ్ తెలిపారు. రానున్న మూడు నెలల్లో వందే భారత్ స్లీపర్ కోచ్ సేవలను ప్రయాణికులకు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. వందే భారత్‌లో నాసిరకం ఆహార పదార్థాల ఫిర్యాదులపై మంత్రి మాట్లాడుతూ, భారతీయ రైల్వే రోజుకు 13 లక్షల భోజనాన్ని అందిస్తోందని, ఫిర్యాదులు చాలా తక్కువగానే ఉన్నాయన్నారు. అయితే ఇప్పటికే అందిన ఫిర్యాదులపై ఆందోళన చెందుతున్నాని, సంబంధిత క్యాటరర్లు, సరఫరాదారులపై కఠిన చర్యలు తీసుకున్నామని తెలిపారు. కాగా, బీఈఎంఎల్ ఆవరణలో ఏర్పాటు చేసిన వందేభారత్ తయారీ కేంద్రానికి మంత్రి శంకుస్థాపన చేశారు. బీఈఎంఎల్ కాంప్లెక్స్ సమీపంలో 9.2 ఎకరాల విస్తీర్ణంలో కొత్త హ్యాంగర్ సదుపాయానికి వైష్ణవ్ శంకుస్థాపన చేశారు.

## కార్పొరేటర్లు నేతలు.. స్థానిక ప్రజల ఇబ్బందులను తొలగించండి

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**ఉప్పల్, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా తగు జాగ్రత్తలు తీసుకోవాలి, అత్యవసరం అయితే తప్ప బయటకు రాకూడదని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ప్రజలకు సూచించారు. ఎడతెరిపి లేని వర్షాల కారణంగా వాగులు చెరువుల నిండు కుండాలగా మారి పొంగిపొర్లుతున్నాయని,ప్రభుత్వ అధికారులు ,యంత్రాంగం అందరూ ఎప్పటికప్పుడు పరిస్థితులు గమనిస్తూ అలర్ట్ గా ఉండాలని పేర్కొన్నారు. అధికారులు హెల్ప్ లైన్ సెంటర్ లు ఏర్పాటు చేసి ,పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలి కార్పొరేటర్లు బిఆర్ఎస్ పార్టీ నాయకులు డివిజన్లలో పర్యటించాలని విజ్ఞప్తి చేశారు.

## నేడు గోదావరి జిల్లాలో...

### విద్యా సంస్థలు అంగన్వాడి కేంద్రాలకు సెలవు



**గోకవరం, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలకు, అంగన్వాడి కేంద్రాలకు నేడు సెలవును ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో అధిక వర్షాలు కురిసే అవకాశం దృష్ట్యా తూర్పుగోదావరి జిల్లా పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు, కాలేజీలకు, డిగ్రీ కళాశాలలకు, అంగన్వాడీ కేంద్రాలకు ప్రభుత్వ సెలవు దినంగా ప్రకటిస్తున్నట్లు తెలియజేశారు.

## సభ్యత్వ నమోదుపై బిజెపి సమావేశం



**హబ్సిగూడ, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు సన్నాహక సమావేశం హబ్సిగూడ డివిజన్ బిజెపి అధ్యక్షుడు కక్కిరేణి హరీష్ ఆధ్వర్యంలో ఆయన నివాసంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ కక్కిరేణి చేతన సభ్యత్వ నమోదు ఉప్పల్ ఇంచార్జ్ పోతగాని గోపాల్ గౌడ్ హాజరైనారు. ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ హబ్సిగూడ డివిజన్ లో చాలా బలంగా ఉందని సభ్యత్వ నమోదు కార్యక్రమం పండుగ వాతావరణంలా ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర పార్టీ ఇచ్చిన పిలుపుమేరకు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సంజయ్ పటేల్, డివిజన్ ప్రధాన కార్యదర్శి చెల్లోజు ఎల్లాచారి, బొమ్మగోని రఘుపతిగౌడ్, గడ్డం సాయికిరణ్ వేములకొండ వెంకన్న గౌడ్ జిల్లెల రవీందర్ రెడ్డి రంగ రవి, దారం వెంకటేష్ గుప్తా,పూజారి సోమయ్య గౌడ్ పెంటవల్లి వెంకన్న, వాసం పాండు అరవింద్ లక్ష్మణ్, భానోత్ రమేష్ నాయక్, కనావత్ రాజు నాయక్, పుచ్చల అశోక్ ,గడ్డం వెంకట్ సాయి, మహిళా మోర్చా అధ్యక్షురాలు రాగి లత సాదినేని గీత, కొండేరు స్రవంతి, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండండి

### తాహసిల్దార్ సురేష్, ఎస్సై గణేష్



**ముస్తాబాద్, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** శనివారం రాత్రి నుండి భారీ వర్షాలు కురుస్తున్న దృష్ట్యా ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇండ్ల నుండి బయటికి రావద్దని రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండలం తహసిల్దార్ సురేష్, ఎస్ఐ గణేష్ పేర్కొన్నారు. భారీ వర్షాల నేపథ్యంలో మండలంలోని రామలక్ష్మణ పల్లె ఎల్లారెడ్డిపేట మండలం పధిర గ్రామాల మధ్య మానేరు నది ప్రవాహాన్ని వేరు వేరుగా పరిశీలించారు. ప్రజలు ప్రమాదం బారిన పడకుండా ముందస్తుగా దారిని భారికేడ్ ట్రాక్టర్ ట్రాలీతో రెండు గ్రామాల రహదారిని ఎస్సై గణేష్ మూసివేశారు. వరద ప్రభావిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి వరద ప్రవాహం ఎక్కువగా ఉన్న దృష్ట్యా ప్రయాణికులు వాగు దాటేందుకు ప్రయత్నించవద్దని వారు సూచించారు. లోతట్టు ప్రాంతాలు, చెరువులు,వాగుల వరద ప్రవాహాలను అధికారులు ఎప్పటికప్పుడు కనిపెట్టుకుంటూ ఉండాలని, వరద ప్రవాహం ఎక్కువగా ఉన్న చోట రవాణా జరగకుండా బారికేడ్లు ఏర్పాటు చేసి అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు. అలాగే విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాజశేఖర్,ఖాసీం అధికారులు రఘు రామలక్ష్మణ పల్లె మాజీ సర్పంచ్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో కూలిన పెంకుటిల్లు



**తూప్రాన్, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ పరిధిలో గల వెంకటాపూర్ పిటీ.లో గత రెండు రోజుల నుంచి ఎడతెరిపి కురుస్తున్న భారీ వర్షాలకు వెంకటాపూర్ కు చెందిన ఊర్మిళ లక్ష్మారెడ్డిగారి పెంకుటిల్లు ఆదివారం మధ్యాహ్నం సమయంలో కురిసిన వర్షానికి కూలిపోవడం జరిగింది. ఈ గృహంలో కిరాణా షాపు నడిపిస్తూ జీవనం కొనసాగిస్తున్నారు. ముఖ్యంగా ప్రమాదం జరిగిన సమయంలో ఎవరికి గాయాలు కాక పోవడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకోవడం జరిగింది.

# సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి

### ఒపి ఎస్ విదానాన్ని పునరు ద్ధరించాలి

### టిజిఈ జెఏసి చేర్మన్ ఎండి.జావిద్ అలీ




**సంగారెడ్డి, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్లకు పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ చేయాలని టి జీ ఈ జే ఏ సి జిల్లా చేర్మన్ జావిద్ అలీ కో చేర్మన్ వైద్యనాథ్ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఆదివారం సెప్టెంబర్ 1 తేదిన రాష్ట జే ఏ సి పిలుపు మేరకు స్థానిక ఐ బి నుంచి కలక్టరేట్ వరకు నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సెప్టెంబర్ 1ని సిపిఎస్ విద్రోహ దినంగా పాటిస్తూ నిరసన తెలుపు తున్నామనిఅన్నారు. ఉదయం వర్షం లెక్క చేయకుండా నల్ల బ్యాడ్జిలు నిరసన ప్రదర్శన చేయడం జరిగిందని తెలిపారు.ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల సంఘాల అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఇట్టి కార్యక్రమంలో కేంద్రప్రభుత్వం ఉద్యోగులపై కక్ష చర్యలు మానుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో తెలిపినట్టుగ ప్రభుత్వ ఉద్యోగులకు అందరికీ సి పి ఎస్ విధానం రద్దు చేసి ఓ పి ఎస్ విధానం తీసుక రావడానికి కృషి చేయాలన్నారు. గత ప్రభుత్వం బిఅర్ఎస్ ప్రభుత్వం మూడు డిఏ లను పెండింగ్ ఉంచిందని తెలిపారు. వెంటనే ఉద్యోగులకు డిఎలు అందించా లన్నారు. ఇప్పటి వరకు ఐదు డి ఎ లు పెండింగ్ లో ఉన్నాయని వెంటనే ఉద్యోగులకు విడుదల చేయాలని పేర్కొన్నారు. అలాగే తొందరలో పిఆర్సిని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉద్యోగ ఉపాధ్యాయులు పెన్షనర్లు జే ఏ సి స్టీరింగ్ కమిటి సభ్యులు తది తరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలకు పార్టీల రంగులు వేయొద్దు

### కాశీబుగ్గ సిఐ దాడి మోహన్ రావు



**శ్రీకాకుళం, సెప్టెంబరు 1 (నిఘా న్యూస్):** వినాయక చవితి పూజా ఉత్సవ మండపాలకు అనుమతులు తప్పనిసరి అని కాశీబుగ్గ సి.ఐ దాడి మోహన్ రావు అన్నారు. ఆదివారం విలేకరులతో మాట్లాడారు. వినాయక ఉత్సవాలకు తీసుకోవలసిన నియమ, నిబంధనలు వివరించారు. కమిటీ సభ్యులు ఆధార్, అడ్రసుతో పాటు ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా అందించాలని తెలిపారు. పూజ ఎన్ని రోజులు ఏర్పాటు చేయనున్నారో క్లుప్తంగా వివరములు అందించాలని సూచించారు. విగ్రహం ఏర్పాటు చేసే ప్రదేశం, విగ్రహం ఎత్తు, విగ్రహం తయారీకి వాడే పదార్థాలు నిమజ్జన ప్రదేశం తీసుకొని వెళ్ళే మార్గం మార్గ మద్యలో కరెంట్ వైర్లు,చెట్లు అడ్డం లేకుండా కమిటీ సభ్యులు చూసుకోవాలన్నారు. నిమజ్జనం రోజు ఉపగించే వాహనం డాక్యుమెంట్స్, డ్రైవరు లైసెన్సు జీరాక్స్ కాపీ అందించాలని, ముఖ్యంగా డ్రైవర్ బండి నడిపేటప్పుడు డ్రింక్ చేయ కూడదన్నారు. డి.జె లో సౌండ్ తక్కువగా ఉండాలని, తక్కువ సౌండ్ సిస్టం బాక్స్ లు డి.జె కు మాత్రమే అనుమతి ఉంటుందన్నారు. పూజ మండపం వద్ద అగ్ని ప్రమాదం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని హుండీ,విలువైన వస్తువులు రాత్రి పుట మండపంలో ఉంచ రాదన్నారు. నిమజ్జన సమయంలో ట్రాఫిక్ కి అంతరాయం కలుగ కుండా కమిటీ బాధ్యత తీసుకోవాలన్నారు. విగ్రహ నిమజ్జనం రాత్రి 11:00 గంటల లోపు ముగించాలని, పొలిటికల్ వ్యక్తులను రెచ్చగొట్టే విదంగా ప్రవర్తించ కూడదన్నారు. మండపాలకు పార్టీ రంగులు వేయ కూడదన్నారు. మండపమునకు కావాల్సిన అనుమతులు సంబందిత డిపార్ట్మెంట్లు నుంచి తీసుకోవాలని సూచించారు. అనుమతులు లేకుండా పూజా మండపాలు ఏర్పాటు చేసిన చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# అభాగ్యులకు స్పందన ఫౌండేషన్ సాయం



**శ్రీకాకుళం, సెప్టెంబరు 1 (నిఘా న్యూస్):** సంతబొమ్మాళి మండలం బడే కుప్పన్నపేట కార్యస్థానంగా పనిచేస్తున్న కే.పి.స్పందన ఫౌండేషన్ నేడు పలువురికి ఆర్థిక సాయం అందించింది. గోటివాడ ప్రసన్న కుమార్ గత సంవత్సరం నవంబర్ పెయింటింగ్ పని చేస్తూ పరంజ పైనుంచి కిందకి పడిపోయాడు. ఇంకా ఎముక కలవడానికి 8 నెలలు సమయం పట్టేలా ఉందని డాక్టర్ గారు చెప్పారు. ఆపరేషన్ కి ఆరోగ్యశ్రీ వర్తించినా బొనిస్టా ఇంజెక్షన్ ఒక్కోటి ఏడు వేల రూపాయలు భరించడం, కుటుంబం పోషణ కష్టమగుటచే స్పందన ఫౌండేషన్ ను ఆశ్రయించగా 10 వేల రూపాయలు సాయం అందించింది.మలగాం పంచాయతీ సూరవానిపేటకు చెందిన పరిమల్లి కొర్లమ్మ గత కొన్నాళ్లుగా ఆక్యూట్ ట్యుబర్కలోసిస్ తో బాధ పడుతూ మంచానికే పరిమితమైన స్థితిలో కుటుంబ పోషణకై ఒక నెలకు సరిపడా ఇరవై అయిదు కేజీల బియ్యం తోపాటు,25 రకాల నిత్యావసర వస్తువులు,బలవర్ధక మందులు కొనుగోలుకు సాయం అందజేశారు. కార్యక్రమంలో అధ్యక్షులు షణ్ముఖ మాస్టర్ నరసాపురం సర్పంచ్ భూషణ్ రెడ్డి, మలగా మాజీ సర్పంచ్ బుచ్చ మురళి శిమ్మన్న, శివారెడ్డి మల్లేసు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు నేపథ్యంలో అధికారులు సిద్ధంగా ఉన్నారు

### ఇబ్బందులు ఉంటే వెంటనే కాల్ చేయండి

### ఉప్పల్ డిసి జి.ఆంజనేయులు



**ఉప్పల్, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కడగకుండా ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ జి ఆంజనేయులు పేర్కొన్నారు. ఆదివారం ఉప్పల్ వరంగల్ జాతీయ రహదారిపై వర్షాల కారణంగా పడిన గుంతలను నాగేందర్ నాయక్ ఆధ్వర్యంలో మాన్సూన్ సిబ్బందితో కలిసి గుంతలను పూడ్చి సహాయక చర్యలు చేపట్టారు. ఆదివారం కావడంతో వాహన దారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరో 48 గంటల పాటు భారీ వర్షాలు పడనున్న నేపథ్యంలో ఉప్పల్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సర్కిల్ పరిధిలోని చిలుకానగర్, ఉప్పల్ హబ్సిగూడ రామంతపూర్ డివిజన్ల పరిధిలో పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజలకు సహాయ సహకారాలు అందించేందుకు మాన్సూన్ సిబ్బంది 24 గంటల పాటు పనిచేస్తుందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రాజకుమార్ తోపాటు మాన్సూన్ సిబ్బంది పాల్గొన్నారు.

# వరద తాకిడికి నష్టపోయిన పంట పొలాలు



**పామర్రు, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** మొవ్వ మండలములోని భారీ వర్షాలకు ముంపుకు గురైన వరి పొలాలను ఆదివారం సిపిఎం పార్టీ మండల నాయకత్వం పరిశీలించింది. నిడుమోలు,వీరాయిలంక, కాజా మందపాలెం, అవిరిపూడి తదితర గ్రామాల్లో మండల నాయకత్వం పర్యటన చేసింది రైతులతో కలిసి ఇబ్బందులను తెలుసుకోవడం జరిగింది. మండలంలో పంట పొలాలు ముంపుకు గురైనట్లు నాయకుల దృష్టికి ఆయా గ్రామాల రైతులు తెలిపారు. కాజ పంచాయితీ మందపాలెం అయినంపూడి వంతెన వద్ద భారీగా పేరుకు పోయిన గుర్రపు డెక్కను పరిశీలించింది అలాగే వంతెన పక్కన ఉన్న కరకట్ట కొట్టుకుపోయి ముంపుకు వరి పొలాలు గురయ్యే పరిస్థితి ఉంది. గత నెల రోజులుగా అధికారులు కోతకు గురైన కట్టను పరిశీలించి వెళ్ళినారు. కానీ ఇంతవరకు ఎటువంటి మరమ్మతులు చేపట్టలేదని రైతులు ఆందోళనకు గురవుతున్నారు. వెంటనే సంబంధిత అధికారులు కోతకు గురైన కట్టను యుద్ధ ప్రతిపాదికన పూడ్చాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది. అలాగే మునిగిన వరి పొలాలను పరిశీలించి రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు శీలం నారాయణరావు మండల కమిటీ నాయకులు మద్దుల బసవరావు ఉప్పులపు వెంకటాద్రి కొడాలి కరుణాకర్ రావు జొన్నలగడ్డ వాసు కొనకల్ల రాంబాబు. బోలేం వెంకటాచలం తదితరులు పాల్గొన్నారు.

# పాకాలలో జనసేన పార్టీ కార్యాలయం

### ప్రారంభించిన చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి, పసుపులేటి హరి ప్రసాద్



**చంద్రగిరి, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** పాకాలలో జనసేన పార్టీ కార్యాలయాన్ని పాకాల మండల జనసేన పార్టీ అధ్యక్షుడు తలారి గురునాథ్ ఆధ్వర్యంలో ఆదివారం చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని,జనసేన పార్టీ నాయకులు పసుపులేటి హరిప్రసాద్,చిత్తూరు జిల్లా పార్లమెంటరీ అధ్యక్షుడు సి.ఆర్.రాజన్ లు ప్రారంభించారు.జనసేన పార్టీ చంద్రగిరి నియోజకవర్గ ఇన్చార్జ్ దేవర మనోహర్,తిరుపతి జనసేన పార్టీ మహిళా నాయకురాలు సుభాషినిలు,పాకాల జడ్పిటిసి నంగా పద్మజా బాబు రెడ్డి,వలపల దశరథ నాయుడు,మండల నాయకులు, మహిళా నాయకురాలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేశారు. ముందుగా ఆంజనేయ స్వామి గుడి నుండి ఆర్టీసీ బస్టాండ్ వరకు బైక్ ర్యాలీగా వచ్చారు.అనంతరం జనసేన పార్టీ జెండా ఆవిష్కరణ చేసి, కార్యాలయాన్ని ప్రారంభించారు.

## చెరువులను చూడటానికి వెళ్ళవద్దు

### షాద్ నగర్ పట్టణ సిఐ విజయ కుమార్



**షాద్ నగర్, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** ఫరుక్ నగర్ మండల ప్రజలకు షాద్ నగర్ సీఐ విజయ్ కుమార్ కీలక ప్రకటన చేశారు. ప్రస్తుతం పడుతున్న భారీ వర్షాల కారణంగా అన్ని గ్రామాలలో చెరువులు, వాగులు, గుంతలు నీటితో నిండి పొంగి పొర్లుతున్న క్రమంలో ఎవరు కూడా చేపలు పట్టడానికి, ఈతకు కానీ వెళ్ళ రాదనీ విజ్ఞప్తి చేశారు. పాత, పురాతన ఇండ్లలో నివాసం ఉండరాదని పేర్కొన్నారు. అయ్యవారిపల్లి నాగులపల్లి ప్రాంతాలలో ప్రవహిస్తున్న వాగులు నీటి ప్రవాహాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సిఐ విజయ్ కుమార్ మీడియాకు తెలిపారు.

## రక్త దానం చేసిన కార్మిక నేత పినపాక



**షాద్ నగర్, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** అన్ని దానాల కన్నా రక్తదానం గొప్పదని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ అన్నారు. బాలానగర్ మండలం ఉడిత్యాల గ్రామానికి చెందిన శివ అనే వ్యక్తికి గత నెల 22 నా ఎన్ హెచ్ 44 రోడ్ రాజాపూర్ దగ్గర జరిగిన రోడ్ ప్రమాదంలో తీవ్రంగా గాయపడి మహబూబ్ నగర్ ఎస్వీఎస్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న నేపథ్యంలో అత్యవసరంగా శస్త్ర చికిత్స నిమిత్తం బి నెగిటివ్ రక్తం కావాలని పినపాక ప్రభాకర్ రావును సంప్రదించగా తను వెంటనే స్పందించి ఎస్వీఎస్ హాస్పిటల్ కి వెళ్లి రక్త దానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆపదలో ఉన్న వారికి రక్త దానం చేసి ప్రాణాలు కాపాడలన్నారు. తను తన జీవితంలో ఇప్పటి వరకు 38 సార్లు రక్త దానం చేశానని ఈ సందర్భంగా గుర్తు చేశారు.

## వినాయక మండపాలకు అనుమతులు తప్పనిసరి

### పాకాల సిఐ కె.మద్దయ్య ఆచారి



**చంద్రగిరి, 1 సెప్టెంబర్ (నిఘా న్యూస్):** పాకాల మండలం పాకాల పోలీస్ స్టేషన్ లో పాకాల సిఐ కె.మద్దయ్య ఆచారి మీడియా సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాకాల సిఐ కె.మద్దయ్య ఆచారి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వినాయక చవితి పండగ సందర్భంగా వినాయక మండపం ఏర్పాటు చేయుటకు ప్రజల కోసం ప్రత్యేకంగా ఒక సింగల్ విండో క్లియరెన్స్ విధానం తీసుకువచ్చిందని తెలిపారు. వినాయక విగ్రహ మండపం ఏర్పాటు కోసం 7995095800 నెంబర్ కు వాట్సాప్ ద్వారా హాయ్ అని సందేశం పంపిస్తే నిరభ్యంతర పత్రం అనుసరించవలసిన ప్రక్రియ మొత్తం వాట్సాప్ ద్వారా మొబైల్ ఫోన్ కు వస్తుందని తెలిపారు.

## రాజశేఖర్ కాలనీలో.. అమ్మవార్ల విగ్రహ ప్రతిష్ట

### దేవాలయాల నిర్మాణ కర్త బొమ్మకు శివకు డా.లక్ష్మి వీరమల్లు సన్మానం





**బోడుప్పల్, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** బోడుప్పల్ రాజశేఖర కాలనీ లో ఎంతో ప్రసిద్ధి చెందిన శ్రీ మహంకాళేశ్వర శ్రీ బంగారు మైసమ్మ దేవాలయాలు, విఘ్నేశ్వర సుబ్రహ్మణ్య స్వామి ఆంజనేయ, నవగ్రహ సహిత తదితరుల విగ్రహాలను ప్రతిష్ఠించారు. గత మూడు రోజులుగా సుమారు 20 మంది వేదపండితులతోపాటు స్థానిక పురోహితులు శ్రీనివాస్, నవీన్ సమక్షంలో బొమ్మకు శివ దంపతుల సహకారంతో ఘనంగా నిర్వహించారు. వేలాది మంది భక్తుల మధ్య యాగలు హెూమాలు వివిధ పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. భక్తుల కోరిక మేరకు దేవాలయ నిర్మాణానికి సహకరించిన బొమ్మకు శివ దంపతుల కుటుంబ సభ్యులకు దేవదేవుళ్ళ ఆశీర్వాదాలు ఉండాలని సకల భక్తుల కోర్కెలు తీర్చాలని సామాజిక కార్యకర్త డా లక్ష్మి వీరమల్లు కోరారు.

## ఫకీర్ పేట రోడ్డు పనులను ప్రారంభించిన జడ్పిటిసి



**చంద్రగిరి, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** పాకాల మండలం ఇరంగారిపల్లి పంచాయతీ స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల రోడ్డు మార్గం నుండి ఫకీర్ పేట పోవు దారి నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డి,మండల నాయకులు టిజె ప్రవీణ్,నాగరాజు నాయుడు,పల్లుణ కుమార్, మోహన్, స్థానిక సర్పంచ్ కలిసి ఆదివారం ప్రారంభించారు. దారి సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.అలాగే చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నానికి,స్థానిక మండల నాయకులకు,ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, ఉమాపతి నాయుడు, మోహన్, మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## మూసారాం బ్రిడ్జిపై భారీగా మురుగు నీరు

### గోతులు పడిన రహదారి

### ట్రాఫిక్ రాక పోకలకు ఇబ్బంది



**అంబర్ పేట, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** మూసారాం బ్రిడ్జి వద్ద ప్రధాన రహదారిపై భారీగా చేరుతున్న మురుగు నీటి కారణంగా ట్రాఫిక్ రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతుంది. పక్కనే ఉన్న పెట్రోల్ పంప్ సమీపంలో డ్రైనేజీ పొంగి పొర్లి గత 15 రోజులుగా మురుగు నీరు అంత బ్రిడ్జి వద్ద రోడ్డుపైకి చేరుతుంది. రోజుల తరబడి మురుగు నిలుస్తుండడంతో రోడ్డంతా గోతులమయంగా మారి వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బందిగా మారింది. ఒకవైపు మూసారాం బాగ్ బ్రిడ్జ్ నిర్మాణ పనులు జరుగుతుండగా, ఉన్న ఒక బ్రిడ్జ్ పై మురుగు నిలిచి పాదచారులు సైతం నడవలేని పరిస్థితులు నెలకొన్నాయి. మురుగు కారణంగా మూసారాంబాగ్ బ్రిడ్జి వద్ద తరచూ ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది. మురుగు నీటి కారణంగా వాహనదారులు పాదచారులు ఇబ్బంది పడుతున్న ఇటు జలమండలి అధికారులు గానీ అటు జిహెచ్ఎంసి అధికారులు గానీ పట్టించుకోవడంలేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖల ఉన్నతాధికారుల స్పందించి సమస్యను పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి




**కోరుకొండ, సెప్టెంబరు 1 (నిఘా న్యూస్):** సి జనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని పీహెచ్సీ వైద్యాధికారి డాక్టర్ టి ఉదయ ఏంజెల్ తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉందందున ప్రభుత్వ ఆదేశాల మేరకు డాక్టర్ ఉదయ్ ఏంజెల్ ఆధ్వర్యంలో కానవరం గ్రామంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు జరిగిందన్నారు. అలాగే రాజానగరం పరిధిలో ఉన్న అన్ని గ్రామాల నందు ఫేవర్ డయేరియా, సర్వే లైన్స్ నిర్వహించడం జరిగిందని సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి వివరించారు. 64 మందికి మందులు ఇవ్వడం జరిగింది ఇందులో భాగంగా ఇద్దరికీ మలేరియా డెంగు రక్త పరీక్షలు చేయగా ఇద్దరకు నెగిటివ్ వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ ఎన్వివి రమణ, ఎమ్మెల్ హెచ్ పి స్వరూప హెల్త్ అసిస్టెంట్ రవికుమార్ ఏఎన్ఎం సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు మీకోసం.. ప్రజా సమస్యల పరిష్కార వేదిక

### జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**కోరుకొండ, సెప్టెంబరు 1 (నిఘా న్యూస్):** నేడు సోమవారం "ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక- "మీకోసం" ద్వారా కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ ఎస్. చిన్న రాముడు, ఇతర జిల్లాల అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించ నున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి ఆదివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు. జిల్లా స్థాయిలో కలెక్టరేట్ నందు, అదేవిధంగా డివిజన్, మునిసిపల్, మండల స్థాయిలో ఆయా ప్రధాన కార్యాలయాల్లో సంబంధిత శాఖల అధికారులు ప్రజలకి అందుబాటులో ఉండి ప్రజలు నుంచి అర్జీలు స్వీకరించనున్నట్లు తెలియ చేశారు. ప్రజలకి స్థానికంగా అందుబాటులో ఉండి అధికారులు డివిజన్, మండల కేంద్రాలలో అర్జీలు స్వీకరించడం పరిష్కారం చేయనున్నట్లు, కావునా ప్రజలు ఈ మేరకు స్థానికంగా ఉండే అధికారులకి అర్జీలు అందచేయాలని కలెక్టర్ పేర్కొన్నారు.

## ప్రజలను అప్రమత్తం చేసిన కౌన్సిలర్

### 11వ వార్డు కౌన్సిలర్ అరుణ్ గౌడ్



**తూప్రాన్, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** తూప్రాన్ మున్సిపల్ పరిధిలో గల 11వ వార్డు పడాలపల్లిలో రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని కౌన్సిలర్ బొంది అరుణ గౌడ్ వీధుల గుండా తిరుగుతూ పెంకుటీలను పరిశీలిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని శిథిలావస్థగా ఉన్న ఇళ్లలో ఎవరు ఉండకూడదని కరెంటు పోల్స్, కరెంటు వైర్ల సమీపంలో ప్రజలు నిలిచి ఉండరాదని తగు జాగ్రత్తల్లో ఉండాలని వార్డు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. వీరితోపాటు మాజీ వార్డ్ మెంబర్ కానుకుంట సుదర్శన్, ముఖద్దం సుధాకర్, నంది సురేష్, కానుకుంట యాదగిరి, హేమాద్రి, నీరుడి రాజు, బత్తుల ఉదయ్ కుమార్, బిక్షపతి, నర్సింగ్ ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు.

# ఈనెల 4న కోదండ రాంకు పౌర సన్మానం

### పౌర సన్మాన పోస్టర్ ఆవిష్కరణ

**ముషీరాబాద్, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** తెలంగాణ ఉద్యమ రథసారథి, తెలంగాణ జన సమితి రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం శాసనమండలి సభ్యుడుగా ఎన్నికైన సందర్భంగా ఈనెల 4న ఆత్మీయ పౌర సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు గ్రేటర్ హైదరాబాద్ తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ఎం.నరసయ్య వెల్లడించారు. ముషీరాబాద్ జన సమితి కన్వీనర్ మెరుగు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో గాంధీనగర్ లో పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా నరసయ్య మాట్లాడుతూ కోదండరాంకు సన్మానం అంటే తెలంగాణ సమాజానికి సన్మానం చేసినట్లుగా భావిస్తూ సన్మాన సభ ఏర్పాటు. ఈ సందర్భంగా లోయర్ ట్యాంక్ బండ్ కట్ట మైసమ్మ దేవాలయం నుంచి ఇందిరా పార్క్, బీమా మైదానం,అశోక్ నగర్, గాంధీ నగర్, ఆర్టీసీ క్రాస్ రోడ్స్ మీదుగా భారీ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ర్యాలీ వెళ్లే దారి పొడవునా పౌర సమాజం కోదండ రాముకు స్వాగత ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ ర్యాలీలో తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు చిహ్నమైన బతుకమ్మ, బోనాలు కోలాటం, డోలు, గిరిజన ఆదివాసి ప్రదర్శనలు ఉంటాయని నరసయ్య పేర్కొన్నారు. ముషీరాబాద్ ఉద్యమకారులు, తెలంగాణ ఉద్యమకారులు ఈ కార్యక్రమానికి



పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో తెలంగాణ జన సమితి గ్రేటర్ హైదరాబాద్ ప్రధాన కార్యదర్శి బట్టల రామచందర్ ,బీసీ సెల్ అధ్యక్షుడు ఎస్ జస్వంత్ కుమార్, గాంధీనగర్ డివిజన్ అధ్యక్షుడు గుండెల్లి రవీందర్ యాదవ్ ,కవాడిగూడ డివిజన్ అధ్యక్షుడు అజయ్ గౌడ్ అడిగుమెట్ డివిజన్ అధ్యక్షుడు కాకునూరి సుధాకర్, ముషీరాబాద్ అసెంబ్లీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వెంకటయ్య ,నగర ఉపాధ్యక్షులు జయపాల్ రెడ్డి, మానేపల్లి లక్ష్మణ్ ,నాయకులు నగేష్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంతాల్లో పర్యటించిన కార్పొరేటర్

**గోల్నాక, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్ డివిజన్ లోని లోతట్టు ప్రాంతాల్లో ఆదివారం పర్యటించారు. జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ మారుతి దివాకర్ గారు,ఈఈ దేవిరాజ్, జిహెచ్ఎంసి ఏఈ విగ్నేశ్వరి వర్క్ఇన్స్పెక్టర్ మనోహర్ అధికారులతో కలిసి కార్పొరేటర్ పలు బస్తీలలో పర్యటించారు. వర్షాల కారణంగా డివిజన్ చాలావరకు చెట్లు కూలిపోయాయని,డ్రైనేజీ నిండుకొని ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని కార్పొరేటర్ అధికారులు కోరారు. భారీ వర్షాలు కురుస్తున్నాయని, డివిజన్ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కార్పొరేటర్ విజ్ఞప్తి చేశారు. వర్షాల కారణంగా ప్రజలకు ఏ సమస్యలు వచ్చినా జిహెచ్ఎంసి టోల్ ఫ్రీ నెంబర్ 040-21111111 కు ఫోన్ చేయాలని కోరారు. శంకర్ నగర్ లో వాటర్ క్వాలిటీ తనిఖీ భారీ వర్షాల నేపథ్యంలో అంబర్ పేట చే నెంబర్ వద్ద వాటర్ లాగిన్ పాయింట్ ను



గోల్నాక డివిజన్ కార్పొరేటర్ దూసరి లావణ్య గౌడ్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మిట్టల్, డైరెక్టర్ ఆపరేషన్ విజయ రావు చీఫ్ జనరల్ మేనేజర్ ప్రభులు పరిశీలించారు. అనంతరం శంకర్ నగర్ లో వాటర్ క్వాలిటీని కార్పొరేటర్ అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో జీఎం రామకృష్ణ, డిజిఎం కృష్ణ, మేనేజర్ రోహిత్, జిహెచ్ఎంసి అధికారులు పాల్గొన్నారు.

# విహారిక కాలనీ అధ్యక్షునిగా నాయిని రవీందర్ రెడ్డి

**మేడిపల్లి, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 25వ డివిజన్లోని విహారిక కాలనీ సి సెక్టార్ కాలనీ అసోసియేషన్ కార్యవర్గం గడువు పూర్తి కావడంతో ఆదివారం సలహాదారులు రామకోటి, వీరయ్య, నాగార్జున సమక్షంలో కాలనీ సభ్యులు 90మంది ఏకగ్రీవంగా నాయిని రవీందర్ రెడ్డిని అధ్యక్షునిగా ఎన్నుకున్నారు. అనంతరం పూర్తి స్థాయి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా బి.సంధ్య, ఏ.రమాదేవి, డి.రవి నాయక్, సిహెచ్.శ్రీశైలం గౌడ్ ప్రధాన కార్యదర్శి సిహెచ్.విజయ్ కుమార్ సంయుక్త కార్యదర్శులుగా క్రిష్ణమోహన్, జె.అశోక్, బి.నరసింహారెడ్డి, జి.లక్ష్మీ నిర్వహణ కార్యదర్శులుగా ఇ.రజిని పి.కిరణ్ సంస్కృతి కార్యదర్శి కె.సూరిబాబు లను నియమించారు. ఈ యొక్క కార్యక్రమనికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొని నూతన కార్యవర్గ సభ్యులను, కమిటీ సభ్యులను, సలహాదారులను శాలువలతో సన్మానించి పూలబొకేనందించి శుభాకాంక్షలు తెలిపారు.



గత కార్యవర్గ కమిటీ అధ్యక్షుడు అశోక్ రెడ్డి, కార్యదర్శి రాజు కుమార్ నాయక్, కార్యవర్గ కమిటీ సభ్యులను అభినందించి వీడ్కోలు పలుకుతూ శాలువలతో సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ తనపై నమ్మకంతో అధ్యక్షునిగా ఎన్నుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# కోరుకొండలో జెసి చిన్న రాముడు పర్యటన

### ఈ పంట నమోదుకు ఆదేశాలు

**కోరుకొండ, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** రైతులకు ప్రభుత్వపరంగా మేలు చేకూర్చే విధంగా కోరుకొండ గ్రామంలోని 707 ఎకరాల రెవిన్యూ ఖాతా గా ఉన్న సాగు విస్తీర్ణం భూమిని రైతుల వివరాలు ఆధారంగా ఈ పంట నమోదుకు చర్యలు తీసుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు ఆదేశించారు. ఆదివారం కోరుకొండ మండలంలో కోరుకొండ, కాపవరం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా జెసి చిన్న రాముడు మాట్లాడుతూ శిథిలావస్థకు నివాస యోగ్యంగా లేని సంక్షేమ వసతి గృహాలలో ఉన్న విద్యార్థులను సురక్షిత భవనంలోకి తక్షణం తరలింపు చెయ్యాల్సి ఉంటుందనీ ఆదేశించారు. కాపవరం ఎస్సి బాలికల వసతి గృహం స్లాబ్ శిథిలావస్థకు చేరి ఉండడాన్ని క్షేత్ర స్థాయిలో ప్రత్యక్షంగా జెసి అధికారులతో కలిసి పరిశీలించారు. జిల్లా వ్యాప్తంగా తహసీల్దార్లు, సంబంధిత శాఖల అధికారులు, మండల ప్రత్యేక అధికారులు క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహించి అటువంటి భవనాలు గుర్తించి, ప్రత్యామ్నాయ మార్గాలను సూచించి, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. ఇప్పటికే కలెక్టర్ ఆదేశాల మేరకు 26 మంది బాలికలను సురక్షిత భవనంలోకి తరలించినట్లు అధికారులు తెలియ చేశారు. ఖరీఫ్ సీజన్లో సాగు వివరాలు ఈ పంట



నమోదుకు సెప్టెంబరు 15 వరకూ మాత్రమే సమయం ఉందని జెసి ఎస్ చిన్న రాముడు తెలియ చేశారు. ఈలోగా కోరుకొండ గ్రామంలో రెవెన్యు ఖాతాగా ఉన్న 707 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న సాగు భూమిని రైతుల వివరాల జాబితా మేరకు ఈ పంట గా నమోదుకు రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలనీ పేర్కొన్నారు. అనంతరం తిరుగు ప్రయాణంలో వెస్టు గొనగూడెం వద్ద రహదారి మార్గంలో భారీ వర్షాల కారణంగా ప్రమాదకరంగా ప్రవహిస్తున్న వర్షపు నీరు సక్రమంగా ప్రవహించే విధంగా చర్యలు తీసుకోవాలనీ అధికారులకు సూచనలు చేశారు. జాయింట్ కలెక్టర్ వెంటా జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ మాధవరావు తాసిల్దార్ వి సుస్వాగతం వ్యవసాయ శాఖ ఏడి మల్లికార్జునరావు తదితరులు ఉన్నారు

# బిఆర్ఎస్ లో చేరిన జల్పల్లి కాంగ్రెస్ నేతలు

**పహాడీషరీఫ్, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** బీఆర్ఎస్ పార్టీతోనే అభివృద్ధి జరుగుతుందని మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం పరిధి జల్ పల్లి మున్సిపాలిటీ సాదత్ నగర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన 30 మంది కార్యకర్తలు జల్ పల్లి మున్సిపాలిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ హమీద్ షర్ఫుద్దీన్, సీనియర్ నాయకులు బదర్ ఆధ్వర్యంలో జిల్లెల గూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో. సబితా ఇంద్రారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరటం జరిగినది. పార్టీలో చేరిన యువకులకు బిఆర్ఎస్ పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన యువకులు మాట్లాడుతూ మా ప్రాంత అభివృద్ధి గడిచిన ఎనిమిది నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత శూన్యమని గ్రహించి గతంలో సబితా ఇంద్రారెడ్డి చేసినటువంటి అభివృద్ధి తప్ప,, ప్రస్తుత పరిస్థితుల్లో మా సమస్యలను పట్టించుకునే నాధుడు లేక ఆ పార్టీలో ఇమడలేక ఆవేదనతో మా కాలనీ అభివృద్ధి జరగాలంటే సబితా ఇంద్రారెడ్డి తోనే



సాధ్యమని భావించి పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ పార్టీలో చేరిన యువకులకు సముచిత స్థానం కల్పిస్తానని, పార్టీ కోసం మరింత కష్టపడి పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు.

# కొమరిపాలెంలో ఉచిత వైద్య శిబిరం

### కొంకుదుర్నురు ప్రాథమిక వైద్యశాల ఆధ్వర్యంలో నిర్వహణ

**బిక్కవోలు, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా అనపర్తి నియోజకవర్గం బిక్కవోలు మండలం కొమరిపాలెం గ్రామంలో కొంకుదురు ప్రాథమిక వైద్యశాల వైద్యులచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ విజయలక్ష్మి మాట్లాడుతూ కాలా అనుగుణంగా వచ్చే విష జ్వరాల అవగాహన కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని, ఆదివారం 40 మందిని పరీక్షించగా 18 జ్వరం కేసులు రావడం జరిగిందని వారికి డెంగ్యూ,మలేరియా, టైఫాయిడ్ పరీక్షలు నిర్వహించగా ఇద్దరికి మాత్రం టైఫాయిడ్ పాజిటివ్ వచ్చిందని ఆమె అన్నారు. వారికి చికిత్స అందించి గ్రామంలోని ప్రజలందరికీ




కాలానుగుణంగా వచ్చే జ్వరాలనుంచి, ఏ విధంగా ఆ రక్షణ పొందాలనే అంశంపై అవగాహన కల్పించడం జరిగిందని ఆమె వివరించారు. అంతే కాకుండా ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్యంపై కూడా సర్వే చేయడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కుంకుదురు పిహెచ్సి సిబ్బంది ఆశలు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

## పాకాల బస్టాండ్ లో.. నూతన బస్సు సర్వీసులు ప్రారంభం

### చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని



**చంద్రగిరి, 1 సెప్టెంబర్ (నిఘా న్యూస్):** పాకాల మండలం పాకాల ఆర్టీసీ బస్టాండ్ లో నూతన బస్సు సర్వీసులను చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆదివారం ప్రారంభించారు. పాకాల ఆర్టీసీ బస్టాండ్ కంట్రోలర్ రవిచంద్ర,ఆర్టీసీ అధికారుల ఆహ్వానం మేరకు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ముఖ్య అతిథిగా హాజరై పాకాల ఆర్టీసీ బస్ స్టాండ్ లో తిరుపతి నుండి బెంగళూరుకు, తిరుపతి నుండి కాణిపాకంకు వయా పాకాల మీదుగా బస్సులను నూతనంగా ప్రారంభించారు. కాణిపాకం బ్రహ్మోత్సవాలు ఏడవ తేదీ నుంచి ప్రారంభమవుతాయని అదేవిధంగా కాణిపాకం పుణ్య క్షేత్రానికి నిత్యం భక్తులు వస్తూ పోతు ఉంటారని,బెంగళూరుకి పాకాల నుంచి బస్సు సౌకర్యం లేనందున ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఉప్పల్ లో జోనల్ కమిషనర్ పర్యటన

### అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఆదేశం



**ఉప్పల్, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** ఉప్పల్ సర్కిల్ పరిధిలో ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ఆదివారం విస్తృతంగా పర్యటించారు. ఉప్పల్ మెట్రో స్టేషన్, ఉప్పల్ నల్లచెరువు కట్ట, రామంతపూర్ మోడ్రన్ బేకరీ, హబ్సిగూడ, ఉప్పల్ నుంచి వరంగల్ వెళ్లే జాతీయ రహదారి, మల్లికార్జున నగర్ జోనల్ కమిషనర్ విస్తృతంగా పర్యటించి పరిస్థితులను పరిశీలించారు. కాలనీల్లోనూ ప్రధాన రహదారుల పైన వర్షపునీ నిలవకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. నీరు నిలిచే ప్రాంతాలపై ఫోకస్ పెట్టి ఎప్పటికప్పుడు రోడ్డుపై నిలిచిన నీటిని తొలగించాలని సిబ్బంది, అధికారులకు ఆదేశించారు. వాహనదారులకు, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. మరో 48 గంటల పాటు వర్షాలు పడనున్న నేపథ్యంలో అధికారులు సిద్ధంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. మాన్సూన్ సిబ్బంది అందుబాటులో విధంగా ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి సానిటేషన్ అడిషనల్ కమిషనర్ రఘు ప్రసాద్, ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ జి ఆంజనేయులు, ఈ ఈ.ఎల్ నాగేందర్ నాయక్ లతోపాటు ఇంజనీరింగ్, శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**బాలాపూర్, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** గత రెండు మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా, భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైతేనే బయటికి రావాలని స్త్రీ హస్తిన మహిళా మండలి వ్యవస్థాపక అధ్యక్షురాలు డా ఎర్రం పూర్ణశాంతి గుప్తా పిలుపునిచ్చారు. భారీగా కురుస్తున్న వర్షాల కారణంగా చెరువులు, కుంటలు, డ్రైనేజీ పొంగి పొర్లుతున్నాయని తమ పిల్లలను బయటికి పంపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఏదైనా అత్యవసరం అనుకుంటే జీ హెచ్ ఏం సీ అధికారుల కంట్రోల్ నంబర్ 97046 01866, ట్రీ కటింగ్ 63090 62583 లకు ఫోన్ చేసి సహాయం పొందవచ్చని అన్నారు. ప్రజలు ఆస్తి, ప్రాణ నష్టం జరుగకుండా చూసుకోవాలని, పాత ఇళ్లలో నివస్థితున్న వారు తక్షణమే ఇంటిని విడిచి వెళ్లి ప్రభుత్వం ఏర్పాటుచేసిన ప్రభుత్వ భవనాలు పాఠశాలలు ఆశ్రయం పొందవచ్చని, కరెంటు స్తంభాలు, వైర్లను ముట్టు కోవద్దని కోరారు.

## విరిగిపడ్డ విద్యుత్ స్థంభం



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ నెరేడ్ మెట్ నుండి తిరుమలగిరి వెళ్లే రోడ్డు పై ఆర్కే పురం ఫ్లైఓవర్ వద్ద కరెంట్ పోల్ ఇరిగి పడింది. అందిన సమాచారంపై వెంటనే స్పందించిన సిపి సుదీర్ బాబు అక్కడికి చేరుకొని ట్రాఫిక్ అంతరాయం కలగకుండా తగిన చర్యలు తీసుకున్నారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని జీహెచ్ఎంసి అధికారులు సిబ్బంది మరింత బాధ్యతగా ఉండాలని ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ సుదీర్ బాబు సూచనలు చేశారు.




మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సి హెచ్. దయానంద్ యాదవ్ కు మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి ఎమ్మెల్సీ, మేడ్చల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శంభిపూర్ రాజులు పుట్టినరోజులు శుభాకాంక్షలు తెలియజేశారు.

*-మేడ్చల్, సెప్టెంబర్ 1 ((నిఘా న్యూస్):*

## విద్యా సంస్థలకు నేడు సెలవు



**నారాయణ పేట, సెప్టెంబర్ 1 (నఘా న్యూస్):** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా, అలాగే సోమవారం సైతం భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసేందుకు ఆస్కారం ఉందన్న వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అలుగులు పారుతున్న మేడ్చల్ పెద్ద చెరువు



**మేడ్చల్, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ నుండి వస్తున్న భారీ వరదకు మేడ్చల్ పెద్ద చెరువు జలకలను సంతరించుకుంది. దీనితో అలుగు పారిపరవళ్ళు తొక్కుతుంది. పట్టణ ప్రజలతో మేడ్చల్ పెద్ద చెరువు వద్ద సందడి నెలకొన్నది. దీనితో మేడ్చల్ నుండి కిష్టాపూర్ కు వెళ్లే దారి వాగు బ్రిడ్జి పై నుండి భారీగా నీరు వెళ్లడంతో వాహన దారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు మేడ్చల్ డిపో నుండి కిష్టాపూర్ రహదారిని కలిపి రహదారి అంతా గుంతల మయంగా కావడంతో వాహన దారులు ప్రయాణం చేయాలంటే ఇబ్బంది పడుతున్నారు.

## బలవంతంగా చందాలు వసూలు చేస్తే చర్యలు తప్పవు

### సిఐ బత్తుల సత్యనారాయణ



**ఇల్లందు, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** గణేష్ ఉత్సవాల పేరుతో ఎవరైనా బలవంతంగా చందాలు వసూలు చేసిన ప్రజలను ఇబ్బంది పెట్టినా, దౌర్జన్యంగా వాళ్లపై ఒత్తిడి చేసిన చట్టపరంగా చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. ప్రజలు దాతృత్వంతో ఇచ్చిన కానుకలను తీసుకోవాలన్నారు. ఎవరైనా చందాల పేరుతో బెదిరింపులకు పాల్పడితే వెంటనే 100 దయల్ చేయాలని లేదా పోలీసులకు నేరుగా ఫిర్యాదు చేయాలని సూచించారు.

## సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణి



**పెబ్బేరు, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్యం, సంక్షేమం కోసం అందించే సీఎం సహాయ నిధి చెక్కులను ఆదివారం పెబ్బేరు మున్సిపాలిటీకి చెందిన రాంచంద్రరెడ్డి, హన్మంతు,అనుష,ఆదివారం పెబ్బేరు పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి,ఎంపీ మల్లు రవి, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్ రెడ్డి పట్టణ కేంద్రంలో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి కమిషన్లకు కక్కుర్తి పడకుండా నేరుగా లబ్ధిదారులకు అట్టి డబ్బులు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ రంగారెడ్డి,యుగంధర్ రెడ్డి,భాను ప్రకాష్ రెడ్డి, గంధం రంజిత్ కుమార్,గంధం రాజశేఖర్,సురేందర్ గౌడ్, వెంకటేష్ సాగర్, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య, జగదీశ్వర్ రెడ్డి,బీరం రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మట్టి గణపతి బొమ్మలనే పూజిద్దాం



**విశాఖపట్నం, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** రాబోయే వినాయక చవితికి మట్టి గణపతి బొమ్మలను పూజించుదామని బాల వికాస ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి నరవ ప్రకాష్ రావు పిలుపునిచ్చారు. ఆదివారం విశాఖలో ఫిషింగ్ హార్బర్ దగ్గర ఉన్న బాల వికాస ఫౌండేషన్ బ్రిడ్జ్ స్కూల్లో బాల వికాస ఫౌండేషన్ స్వచ్ఛంద సంస్థ గ్రీన్ క్లైమేట్ టీం ఎన్జీవో సహకారంతో మట్టితో వినాయక బొమ్మల తయారీ ఉచిత శిక్షణ వర్క్ షాప్ ను నిర్వహించారు.

# నవంబర్ 2, 3 తేదీలలో.. సిపిఎం జిల్లా మహాసభలు

- సిపిఎం నాయకుల సన్నాహక సమావేశం
- జరుగబోతున్న మహాసభలకు వేలాదిగా తరలి రావాలి

**తూప్రాన్, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** సీపీఎం పార్టీ 15వ జిల్లా మహాసభ సందర్భంగా తూప్రాన్ లోని శివ శివాని ఫంక్షన్ హాల్ లో 15వ మహాసభల ఆహ్వాన సంఘ సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది, ఈ సమావేశం సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నర్సమ్మ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ సీపీఎం జిల్లా మహాసభలని నవంబర్ 2, 3, తేదీలలో తూప్రాన్ లో నిర్వహించడం జరుగు తున్నదని ఈ మహాసభలు ఆహ్వాన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని




ఈ మహా సభలో మెదక్ జిల్లా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చ జరగబోతుందని ఆయన అన్నారు. బిజెపి నిర్వహిస్తున్న మతోన్మాద ప్రజా వ్యతిరేక, కార్మిక విధానాలకు వ్యతిరేకంగా అఖిల భారత స్థాయిలో సిపిఎం పార్టీ పోరాటాల నిర్వహిస్తుందని అదేవిధంగా మెదక్ జిల్లాలో భూసమస్యల పరిష్కారానికి, పారిశ్రామిక కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని, అదేవిధంగా ఇతర సౌకర్యాలు కల్పించాలని అనేక పోరాటాలు నిర్వహించిన చరిత్ర ఈజిల్లాలో సిపిఎం పార్టీకి ఉన్నదని ఆయన అన్నారు. ముఖ్యంగా కరోనా మామారి విజృంభిస్తున్న సమయంలో మెదక్ జిల్లా కార్యాలయం కేవల్ కిషన్ భవనంలో కారొంటెన్ కేంద్రం పెట్టి ప్రజలకు కార్మికులకు సేవ చేసినటువంటి పరిస్థితి ఉన్నదని ఆయన అన్నారు. సీపీఎం పార్టీ కేవలం ఒక్క పోరాటాల పార్టీ మాత్రమే కాదు, ప్రజాసేవ ప్రజల కోసం పని చేసినటువంటి పార్టీగా సీపీఎం ఉన్నది. ఈ సీపీఎం పార్టీ జిల్లా మహాసభల జయ ప్రదానికి పెద్ద ఎత్తున ప్రజలు సహకరించాలని ముఖ్యంగా తూప్రాన్ ప్రాంతంలో ఉన్న ప్రజలు, కార్మికులు, ప్రతి ఒక్కరూ సహకరించి సిపిఎం పార్టీ 15వ. మహాసభలను జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా వర్గ సభ్యులు, కె.మల్లేష్, సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు, కడారి నాగరాజ్, సంతోష్, సీపీఎం నాయకులు రమేష్, బలమణి, అజయ్, రమవ్వ, యాదగిరి, సిద్దవ్వ, బిక్షపతి, నర్సింలు. తదితరులు పాల్గొన్నారు.

### వర్షాలకు కూలిన ఇళ్లు..

# సందర్శించిన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

**పెబ్బేరు, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలతో శిథిలావస్థలో ఉన్న ఇళ్లు కూలుతున్నాయి. పెబ్బేరు మునిసిపాలిటీలోని 1 వార్డులో దేవమ్మ పాత ఇల్లు కావడంతో ప్రమాదకరంగా ఉండడం, ఆ గదిలో ఎవరూ లేక పోవడంతో పెద్దప్రమాదం తప్పింది. అదే కాలనీతో పాటు మునిసిపాలిటీలోని పలు కాలనీలలో పైకప్పులోకి నీరు రాకుండా, పైకప్పుపై కవర్లను ఏర్పాటు చేసుకున్నారు. ఏకధాటిగా వర్షం కురుస్తుండడంతో తమ ఇళ్లు కూలిపోతాయన్న భయంతో కొందరు ఇంటి యజమానులు ఉన్నారు. కాగా పాత ఇళ్లలో, శిథిలావస్థలో ఉన్న ఇళ్లల్లో ఉండొద్దని అధికారులు, ప్రజాప్రతినిధులు సూచిస్తున్నారు. పెబ్బేరు మున్సిపాలిటీ పరిధిలో 1వ వార్డులో కూలిపోయిన దేవమ్మ ఇంటిని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదివారం పరిశీలించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఘటన స్థలానికి వెళ్లారు. తక్షణ అవసరాల నిమిత్తం ఆర్థిక సహాయాన్ని వారికి అందించి, ఇందిరమ్మ ఇల్లు కచ్చితంగా మంజూరు



చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శిల్పారామం వేధికగా.. రావణ కృత శివ తాండవ స్తోత్రం

**ఉప్పల్, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** ఉప్పల్ శిల్పారామం వేధికగా ఐసిఎండిఏ సారధ్యంలో ప్రపంచ రికార్డును నెల కొల్పే మేఘా ప్రత్యేక కార్యక్రమాన్ని ఆదివారం సాయంత్రం నిర్వహించారు. నిర్వహకులు ఐసిఎండిఎ అధ్యక్షులు సంగీత కళానిధి కన్యా కుమారి, ఫౌండర్ నాధ బ్రహ్మ ఈ.ఆర్ జనార్ధన్, స్టేట్ కో- అర్డినేటర్,హైదరాబాద్ ఇన్ చార్జీలు ఉమామహేశ్వరి, అరుణ శ్రీనివాస్, భవాని విజయ్ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ మేఘా ఈవెంట్ కు విశిష్ట అతిధులుగా కేంద్ర సంగీత అకాడమి అవార్డు గ్రహిత,సంగీత నాటక అకాడమి చైర్ పర్సన్ ప్రో.అలేఖ్య పుంజాల, ప్రముఖ గాయకులు సంగీత రత్నాకర యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ డాన్స్ డిపార్టు మెంట్ డిఎస్ శాస్త్రి, జయలక్ష్మీ అయ్యగారి, ప్రో. అయ్యగారి సోమ సుందరం, తదితరులు హాజరయ్యారు. రావణ కృత శివ తాండవ స్తోత్రం' అనే కార్యక్రమం ప్రపంచ వ్యాప్తంగా ప్రముఖ పుణ్య క్షేత్రం కాశీ నుంచి ప్రారంభమవ్వనున్నదని, అదే సమయంలో హైదరాబాద్ మహానగరం ఉప్పల్ శిల్పారామం నుంచి కూడా ప్రపంచ వ్యాప్తంగా ఒకే సమయంలో దాదపుగా



700 నుంచి 1000 వరకు వివిధ రకాల కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొని తమ ప్రతిభను చాటారు. కూచిపూడి, భరత నాట్యం, సింగర్స్, వాయిద్యం,వీణా,కీ బోర్డు, వాయోలీన్, చిత్ర కారులు తదితరులు అనేక మంది కళకారులు ఈవెంట్లో పాల్గొన్నారు.

# పాలకవర్గం నిర్లక్ష్యం వల్లే ప్రజలకు కష్టాలు

### నిర్లక్ష్యం వల్లనే వరదలు వస్తున్నాయని ఆరోపణలు

**సిరిసిల్ల, సెప్టెంబరు 1 (నిఘా న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల పట్టణంలో సిరిసిల్ల మున్సిపల్ పాలకవర్గం నిర్లక్ష్యం వల్లే వరదలు వస్తున్నాయని ప్రజలు ఆరోపించారు. చేస్తున్నారు.సిరిసిల్ల పాత బస్టాండ్ నుండి మొదలుకొని సంజీవయ్య నగర్, అనంత నగర్,అశోక్ నగర్, వెంకంపేట, సంజీవయ్య నగర్, ప్రాంతాలలో ప్రజలకు వరద కష్టం తప్పడం లేదు వరదలు వచ్చినప్పుడు మాత్రమే సందర్శనకు వస్తారు.కానీ మళ్లీ సంవత్సరాలు గడిచిన శాశ్వత పరిష్కారం చూపలేకపోతున్నారు. గత రెండు మూడు సంవత్సరాల నుండి వరదలు వస్తూనే ఉన్నాయి.ప్రజలు నష్టపోతూనే ఉన్నారు. మరి వరదలు వచ్చాయంటేనే పాలకులుగా గాని అధికారులకు గానీ కాలువలు కాలువ గట్లు గుర్తుకొస్తాయి. వానకాలం పోయిందంటే మళ్ళీ నిద్రమత్తులోకి జారుకుంటారు.అనే సందేహం కలగక మానదు పోయిన పాలకవర్గం తప్పిదాల వల్లే వరదలు వస్తున్నాయి.అంటే వీళ్ళు మీద వాళ్లు వాళ్ల మీద వీళ్ళు చెప్పుకోవడం తప్ప శాశ్వత పరిష్కారం చూపలేకపోతున్నారు. అనేది ప్రజల వాదన పోయిన వానకాలం వరదల వల్ల ప్రజలకు చాలా నష్టం వాటిల్లింది. అప్పటినుండి ఇప్పటివరకు సంవత్సర కాలం గడిచిన మరి అధికారులే గాని పాలకవర్గమే గాని నిద్రమత్తులోనే



ఉన్నారా పోయిన సంవత్సరం బి వై నగర్ నుండి మొదలుకొని కొత్తచెరువు వరకు కాల్వ నిర్మాణం చేపట్టిన కొత్తచెరువు మత్తడి కింద మాత్రం తాత్కాలికంగా కాలువను తీసి వదిలేయడం జరిగింది. మళ్లీ ఈ కాల్వ నిర్మాణం గూర్చి మరచి పోవడం వల్ల శాంతినగర్ శాస్త్రి నగర్ కొత్తచెరువు కింద ఉన్న రోడ్డు ముంపున గురవుతూనే ఉంది. మళ్లీ వానకాలం వచ్చింది వరదలు వచ్చాయా అంటే సందర్శనకు బయలుదేరుతున్నారు.కానీ శాశ్వత పరిష్కారం చేపట్టడం లేదనేది ముంపుకు గురవుతున్న ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇకనైనా అధికారులు పాలకవర్గం కనులు తెరిచి శాశ్వతంగా ఎలాంటి వరదలకు గురికాకుండా శాశ్వత పరిష్కారం దిశగా పనులను చేపట్టాలని సిరిసిల్ల పట్టణ ప్రజలు కోరారు.

# తడిసి ముద్దయిన చింతూరు ఏజెన్సీ

- కొండవాగులు పొంగి రహదారుల స్తంభించాయి
- కుండ పోత వర్షంతో జన జీవనం అస్తవ్యస్తం
- ప్రమాదకర స్థాయిలో పెరుగుతున్న శబరి గోదావరి నదులు




**చింతూరు, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం పెను తుఫానుగా మారి ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల్లో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు చింతూరు ఏజెన్సీ ప్రాంతం తడిసి ముద్దయింది. కొండలపై పడిన వర్షానికి కొండవాగులు పొంగి రోడ్లపై వరద ప్రవహించడంతో రహదారులు మూసుకుపోయాయి. శనివారం అర్ధరాత్రి నుండి ఆదివారం తెల్లవారుజాము వరకు కురిసిన కుండ పోత వర్షానికి సోకిలేరు వాగు పొంగడంతో రహదారి స్తంభించిపోయి చింతూరు వీఆర్పురం రెండు మండలాలకు రహదారి మూసుకుపోయింది. కుయుగురు వద్ద జాతీయ రహదారిపై వరద నీరు వచ్చి చేరడంతో ఆంధ్ర ఒడిస్సా రాష్ట్రాలకు రహదారులు స్తంభించినాయి. కుంట ,సుకుమా మధ్య జాతీయ రహదారి 30 పై వరద నీరు ప్రవహించడంతో ఛత్తీస్గడ్ ఆంధ్రప్రదేశ్ కు రవాణా నిలిచిపోయింది. ఏకాదటిగా కురిసిన భారీ వర్షాలకు మారేడుమిల్లి ఘటిలో కొండ చరియలు విరిగి పడటంతో ప్రమాదాలు సంభవించవచ్చని అధికారులు ముందుగానే హెచ్చరికలు జారీ చేస్తూ పాడేరు ,చింతపల్లి, లంబసింగి, అరకు మరియు మారేడుమిల్లి, చింతూరు ఘాటి రోడ్లపై రాత్రి 7 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు ఎటువంటి వాహనాలను అనుమతించటం లేదని అత్యాసర పరిస్థితుల్లో మాత్రం జిల్లా కలెక్టర్ అల్లూరి సీతారామరాజు కంట్రోల్ రూమ్ 089 352 99 21 కు సంప్రదించవచ్చని ప్రకటించటం జరిగింది. ఇదిలా ఉండగా ఆదివారం మధ్యాహ్నానికి భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం 29. 60 అడుగులకు చేరింది. 43 అడుగులు వస్తే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయవచ్చు. చింతూరు వద్ద శబరి నది నీటిమట్టం కూడా 29. 49 అడుగులకు చేరింది. కూనవరం వద్ద శబరి గోదావరి నదుల ప్రవాహస్థాయి 28.46 అడుగులకు ప్రమాదకర స్థాయిలో ప్రవహిస్తోంది. ఇప్పటికే అధికారులు వాగుల వద్ద ఎటువంటి ప్రమాదం వాటిల్లకుండా పడవలను ఏర్పాటు చేయడం జరిగింది. గిరిజనులను ఏరు దాటించి ఔదార్యం చాటుకున్న ఐటీడీఏ పీవో అపూర్వ భరత్. వరదలు చుట్టుముట్టడంతో రహదారులు మూసుకు పోవడంతో గిరిజనులు ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ క్రమంలో ఆదివారం ఉలుమూరు గ్రామం నుండి చింతూరు వైపుకు వస్తున్న క్రమంలో ఉలుమూరు నుండి ఏజీ కోడేరు గ్రామాల మధ్య రహదారిపై వరద నీరు చేరడంతో ఏజీ కోడేరు గ్రామానికి చెందిన ఇద్దరు చిన్నపిల్లలతో కుటుంబం ఇబ్బందులు పడుతుండటం ఐటిడిఎపిఓ భరత్ కంటపడింది తక్షణమే తన వాహనం దిగి వారిని అందులో ఎక్కించి ఏరు దాటించారు .అదేవిధంగా ఏజీ కోడేరు నుండి ఉలుమూరు గ్రామానికి వెళుతున్న గిరిజన మహిళలు పిఓ వాహనం ద్వారా నీటిని దాటి నారు. పిఓ ఆధ్వర్యం పట్ల గిరిజనులు కృతజ్ఞతలు తెలిపారు.



మరో 24 గంటల పాటు భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరిక నేపథ్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని అన్ని పాఠశాలలకు జిల్లా కలెక్టర్ గౌతమ్ సోమవారం సెలవు ప్రకటించారు. విషయాన్ని ప్రజలు గమనించగలరని కలెక్టర్ తెలిపారు.

*-మేడ్చల్ కలెక్టరేట్, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):*

## కనీస పెన్షన్ అమలు చేయాలి



**గాజువాక, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** ఈపీఎస్ 95 పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం గాజువాక ఉక్కు నగరంలో స్టీల్ ఎగ్జిక్యూటివ్స్ అసోసియేషన్స్ సి భవన్ లో నిర్వహించారు. అసోసియేషన్ నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మార్టూరు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి నేషనల్ హానరబుల్ ప్రెసిడెంట్ మంత్రి రాజశేఖర్ విచ్చేసి మాట్లాడారు. ఈపీఎస్ 95 పెన్షనర్స్ కు మినిమం 9 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఘనంగా అమ్మవారి బోనాలు

### ఎల్లమ్మ తల్లికి ఆదర్శ్ రెడ్డి పూజలు



**పటాన్ చెరు, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** శ్రావణ మాసంలో చివరి వారంలో అంగరంగ వైభవంగా జరుపుకునే బోనాల ఉత్సవాలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఆదర్శ్ రెడ్డి ఎల్లమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకుంటూ పండుగలను జరుపుకోవాలన్నారు. బోనాల ఉత్సవాలను అందరూ కలిసికట్టుగా కులమతాలకు, రాజకీయాలకతీతంగా జరుపుకోవడం సంతోషకర మన్నారు. అనంతరం ఆలయ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ తొంట అంజయ్య, బీఆర్ఎస్ సర్కిల్ యూత్ నాయకులు నరసింహ, నరేష్, ఆలయ కమిటీ సభ్యులు సత్తయ్య, వెంకటేష్, నరేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దామల చెరువులో పూర్వ విద్యార్థుల సమావేశం




**చంద్రగిరి, దామల చెరువు, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** పాకాల మండలం దామలచెరువు జిల్లా ఉన్నత పాఠశాలలో 1983–1984బ్యాచ్ 40 వసంతాల పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమావేశం ఆదివారం జరిగింది. పూర్వ విద్యార్థులు ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొన్నారు. గౌరవ ఉపాధ్యాయులకు పూర్వ విద్యార్థులు కలిసి సన్మానం చేశారు. అందరూ కలిసి మధ్యాహ్నం భోజనం విందు చేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రయాణాలు వాయిదా వేసుకోండి

### భారీ వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



**పాలకుర్తి, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి అన్నారు పాలకుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే యశస్విని ఝాన్సి రెడ్డి, ఉదయం నుండి జోరు వానలో అధికారిలతో కలిసి పలు గ్రామాల్లో పర్యటించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని, ఆత్యవసమైతే తప్పా బయటకు రాకుడని, ప్రయాణాలు కూడా వాయిదా వేసుకోవాలని సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో జన జీవనానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. మరో ఐదు రోజులపాటు భారీ వర్షాలు కొనసాగుతాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో ఎలాంటి పరిస్థితులనైనా ఎదురుకోవడానికి అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఇక కాలువలు, వరదలు వచ్చే పరివాహక ప్రాంతంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఎమ్మెల్యే వెంట ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, అధికారులు తదితరులు ఉన్నారు.

# 2,361 కోట్లతో... స్మార్ట్ పారిశ్రామిక వాడగా జహీరాబాద్

- 3245 ఎకరాల్లో కొత్త పరిశ్రమల విస్తరణ
- లక్షా 74 వేల మందికి ఉద్యోగాలు
- మొత్తం 10 వేల కోట్ల పెట్టు బడులు
- ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలాభిషేకం
- బిజెపి పార్టీ మాజీ ఎంపీ బీబీ పాటిల్

**సంగారెడ్డి, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చేయుటకు దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రభుత్వం కట్టుబడి ఉందని జహీరాబాద్ పార్లమెంట్ మాజీ బిజెపి ఎంపి బీబీ పాటిల్ అన్నారు.ఆదివారం జహీరాబాద్ బిజెపి పార్టీ కార్యాలయంలో ప్రధాని నరేంద్ర మోడీ చిత్ర పటానికి పాలబిషేకం బిజెపి జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి అధ్వర్యంలో చేశారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ (సి సి ఇ ఏ ) 12 కొత్త పారిశ్రామిక స్మార్ట్ సిటీలలో తెలంగాణలోని జహీరాబాద్‌ను 2,361 కోట్లతో కొత్త పారిశ్రామిక నగరంగా అభివృద్ధి చేయుటకు శ్రీకారం చుట్టారన్నారు. పరిశ్రమల స్మార్ట్ సిటి గా ప్రకటించచి నందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రాంతంలో ఉన్న నిరుద్యోగ యువతకు వ్యాపారస్తులకు మహిళలకు రైతులకు తదితరులు అందరికీ ఎంతో ఉపయోగపడుతుందని, తెలిపారు.ఈ పరిశ్రమలు నెలకొల్పడం ద్వారా లక్ష 74 వేల మందికి ఉపాధి లభించస్తుందని అన్నారు. దాదాపు పదివేల కోట్ల పెట్టుబడులు వస్తాయని పేర్కొన్నారు. జహీరాబాద్ పారిశ్రామిక ప్రాంతం కేంద్రంగా ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీ నిర్మాణం అవుతుందని తెలిపారు. 12,500 ఎకరాలు విస్తీర్ణంలో ఈ ప్రాజెక్టు విస్తరించనుందని తెలిపారు. మొదటి దశలో 3245 ఎకరాల్లో పనులు ప్రారంభమవుతాయన్నారు.



ఇండస్ట్రియల్ స్మార్ట్ సిటీని ప్రకటించి నందుకు భారత ప్రధాని నరేంద్ర మోడీకి, కేంద్ర మంత్రి శ్రీ అశ్వని వైష్ణవికి, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డికి, కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ కుమార్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజి రెడ్డి, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ నౌబాద్. జగన్నాథ్, స్టేట్ కౌన్సిల్ సభ్యులు విజేంద రెడ్డి, అనిత పాటిల్, ఎక్స్ జెడ్పి టిసి విజయ్ మోహన్ రెడ్డి,జిల్లా నాయకులు నరసింహారెడ్డి, రాములు, అరుణ కౌలాస్ ,ప్రవీణ్ యాదవ్, వివిధ మండల ఇన్చార్జిలు శ్రీనివాస్ గౌడ్, గొల్ల భాస్కర్, సుభాష్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, పట్టణ అధ్యక్షులు విశ్వనాథ్ స్వామి, వివిధ మండల అధ్యక్షులు వైద్యనాథ్, ఓంకార్ యాదవ్, శ్రీకాంత్, బంటు విశ్వనాథ్, ఎంజి దుర్గయ్య, సీనియర్ నాయకులు సుమ అనిల్, నరేష్పాటిల్ ,శంకర్రెడ్డి,పాండురంగారెడ్డి, జగన్నాథ్ రెడ్డి, పూల సంతోష్ శ్రీనివాస్ రెడ్డి, అడ్వకేట్ బసవరాజ్, సురేష్ పురి, ప్రశాంత్ పాటిల్, పాలింకర్ సంతోష్, గంగువార్ మల్లేష్, రాఘవేందర్ నాయక్ ,వెంకట్, సంగారెడ్డి, రమేష్ రెడ్డి,సుభాష్ పాటిల్, యశ్వంత్ రావు పాటిల్, సిద్దయ్య స్వామి, మల్లికార్జున్ పాటిల్, శోభ రాణి,మంజుల కౌలాస్, జ్యోతి, జై శ్రీ, రమాదేవి, శేఖర్, దశరథ్ తదితరులు బూత్, మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి నాయకులుపాల్గొనడం జరిగింది.





ఉస్మానియా మెడికల్ కళాశాలలో 1978 బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా దేశంలోని వివిధ ప్రాంతాలలో స్థిరపడిన పలువురు డాక్టర్లు హాజరై తమ జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు.
*-హైదరాబాద్, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):*

# ముదిరాజులు ఏకం కావాలి

- సమిష్టి పోరాటంతోనే హక్కులు సాధ్యం అవుతాయి
- పేర్ల ముందు ముదిరాజ్ అని తప్పనిసరిగా వాడాలి
- ఆఖిల భారత ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్

**నిజామాబాద్, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** రాష్ట్రంలో బడుగు బలహీన వర్గాలు ఏకం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అఖిల భారత ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శి కాసాని వీరేష్ ముదిరాజ్ అన్నారు. సబ్బండ వర్గాలు అన్ని ఏకతాటిపైకి రావ ల్సిన సమయం ఆసన్నమైందని, అందులో ముదిరాజ్ లు ముందు ఉండాలని ఆయన సూచించారు. ఆదివారం నిజామాబాద్ జిల్లా అంబేద్కర్ భవన్ రాజీవ్ ఆడిటోరియంలో



ఏర్పాటు చేసిన ముదిరాజ్ ల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాసాని వీరేష్ ముదిరాజ్ మాట్లాడుతూ చట్ట సభల్లో సబ్బండ వర్గాల బలం పెరగాల్సిన అవసరం ఉందని, అందులో ముదిరాజ్ ల ప్రాతినిధ్యం జనాభా దామాషా ప్రకారం ఉండాలన్నారు. బీసీల్లో అత్యధిక శాతం జనాభా ఉన్న ముదిరాజ్ లకు సరైన న్యాయం చేయడంలో ప్రభుత్వాలు విఫలం అయ్యారని ఆయన మండి పడ్డారు. ముదిరాజ్ లను కేవలం ఓటు బ్యాంక్ గా మాత్రమే వాడు కుంటున్నారని, ఈ పద్ధతి మారాలని ఆయన ఆకాక్షించారు. ప్రతి గ్రామం నుండి 10మంది ముదిరాజ్ యువకులు తనతో పాటు ముందుకు వస్తే ముదిరాజ్ జాతిని మరింత బలోపేతం చేస్తాం అన్నారు.ఇక ఓటర్ ఐడి కార్డులో ప్రతి ఒక్క ముదిరాజ్ లు తమ పేర్ల చివరన ముదిరాజ్ అని పెట్టుకోవాలని,ఈ ఆప్షన్ ఉందని ఆయన తెలిపారు. ఇక ముదిరాజ్ లు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందక పోవడానికి కారణం సరైన విద్యా, ఉపాధి అవకాశాలు లేకపోవడమే అన్నారు. ప్రతి ఇంటిఒక్కరూ ముందుకు వస్తే బీసీల రాజ్యాధికారం రావడం ఖాయం అన్నారు. చట్ట సభల్లో బీసీలకు సముచిత స్థానం కోసం చేసే పోరాటంలో ముదిరాజ్ లు ముందు ఉండాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభ రాష్ట్ర నాయకులతో పాటు నిజామాబాద్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షుడు కరాటే రమేష్ ముదిరాజ్, రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ జగదీష్ ప్రసాద్, మెదక్ జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు పుట్టి రాజు ముదిరాజ్, రాష్ట్ర ముదిరాజ్ నాయకులు డాక్టర్ వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

### ఎమ్మార్వో విష్ణు సాగర్

### జిల్లాలోనే కంగ్టిలో అత్యధిక వర్షపాతం



**కంగ్టి, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో మండల ప్రజలు అందరూ కూడా ఇండ్లలోనే ఉండాలని అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుంచి బయటకు రావద్దని కంగ్టి ఎమ్మార్వో విష్ణు సాగర్ కోరారు. సంగారెడ్డి జిల్లాలోనే అత్యధికంగా కంగ్టి మండలంలో 73.8మిమి వర్షం నమోదు అయినట్లు ఆయన తెలిపారు. కరెంటు స్తంభాల కి దూరంగా ఉండాలని ఆయన తెలిపారు. శిథిలావస్థకు చేరిన ఇండ్లలో ఎవరైనా నివాసం ఉంటే వారిని వెంటనే పునరవస్థ కేంద్రాలకు తరలించాలని గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఆదేశించడం జరిగిందని ఆయన తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు అందరు కూడా స్థానిక గ్రామ పంచాయతీలలో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించడం జరిగిందని ఆయన తెలిపారు. మండల రెవెన్యూ అధికారులు అన్నివేళలో అందుబాటులో ఉంటారని ఎక్కడైనా లోతట్టు ప్రాంతాలలో రోడ్లు కొట్టుకపోతే, చెరువులు నిండితే, నివాసపు ఇల్లు కూలిపోతే వెంటనే రెవేన్యూ శాఖ(7569944 234, 9440956531) సంప్రదించాలని ఆయన మండల ప్రజలను కోరారు.

# పునరావాస కేంద్రాలకు.. డీకే నగర్ ప్రజల తరలింపు

**వరంగల్, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** వరంగల్ నగరంలోని 40 వ డివిజన్ లో మురుగునీటి శుద్ధి కేంద్రం వెల్లు డ్రైనేజీ పూడ్చుక పోవడం వలన నీరు అంతయు బయటకి వెళ్ళక కొత్త కుమారి వాడా స్మశాన వాటిక లు కాలేజీలు మునిగి పోతున్నాయని కార్పొరేటర్ మరుపల్ల రవి అన్నారు బీసీ హాస్టల్ వద్ద 8 ఫిట్ల డ్రైనేజీ మురుగునీటి శుద్ధి కేంద్రంకు వెల్లు డ్రైనేజీ 3 ఫీట్లు ఉండడం వలన వర్షాకాలంలో డీకే నగర్ తో పాటు ఇతర ప్రాంతాలు మునిగిపోతున్నాయని ఎన్నో మార్లు మేయర్ కమిషనర్ అధికారుల దృష్టికి తీసుకువచ్చిన ఫలితం లేదన్నారు బి సి హాస్టల్ ఎదురుగా వాల్స్ వద్ద పేరుకుపోయిన చెత్త చెదరని కార్పొరేటర్ మరుపల్ల రవి శానిటేషన్ సిబ్బందితో తొలగింపచేసి నీరు వెళ్లే



దారిలో పెద్దపెద్ద బండరాళ్లు ను జెసిబి సహాయంతో తొలగింప చేశారు డీకే నగర్ నగర్ లో వరదలో చిక్కుకున్న మనుషులను మిల్స్ కాలనీ సీఐ మల్లయ్య, కార్పొరేటర్ మరుపల్ల రవి బయటకి తీసుకువచ్చి పునరావాస కేంద్రంలో తరలించినారు. కరీమాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రంలో ఉన్న వారందరికీ మహానగర పాలక సంస్థ ఆధ్వర్యంలో భోజన ప్యాకెట్లను కార్పొరేటర్ మరుపల్ల రవి అందజేశారు. శానిటరీ ఇన్ స్పెక్టర్ లింగాల కుమార్ స్వామి డీకే నగర్ అభివృద్ధి అధ్యక్షులు కుండే రాజు దాసరి రాజు పిట్టల హరికృష్ణ రాజు వెంకటేశ్వర్లు మాదాసు బిక్షపతి ఠాకూర్ సునీత పాలపిండల రాజశేఖర్ జవాన్ ప్రశాంత్ లు ఉన్నారు.



గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పాలకుర్తి మండలం గూడూరు గ్రామానికి చెందిన గ్యార యాకయ్య ఇంటి పదారి గోడ పాత ఇల్లు మట్టిల్లు కూలి తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కనీసం తల దాచుకోవడానికి ఇల్లు కూడా లేకపోవడంతో కుటుంబమంతా కన్నీరు మున్నిరుగ విలపిస్తున్నారు. స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి చొరవ తీసుకొని ఆదుకోవాలని వేడుకుంటున్నారు.
*-పాలకుర్తి, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):*

# బహిరంగ ప్రదేశాల్లో.. మద్యపానం సేవించే వారిపై కఠిన చర్యలు

**తిరుపతి, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** గ్రామ సభలు నిర్వహించి సైబర్ నేరాలు, గ్రూపు తగాదాలు,మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాల గురించి వివరిస్తు అసాంఘిక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని లేనిపక్షంలో గట్టి చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తున్న పోలీసులు. జిల్లా వ్యాప్తంగా ముమ్మర తనిఖీలు చేపట్టిన పోలీసులు. జిల్లా ఎస్పీ.ఎల్.సుబ్బరాయుడు ఐపీఎస్. ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గట్టి చర్యలు తీసుకుంటున్నారు. రాత్రి వేళ బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం సేవించే వారికి కౌన్సెలింగ్ ఇస్తూ మద్యపానం సేవించడం వల్ల కలిగే అనర్థాలు గురించి తెలిపి చర్యలు తీసుకుంటున్నారు.. సత్ప్రవర్తన కలిగివుండాలని కౌన్సెలింగ్ ఇస్తున్నారు. స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కేసులు నమోదు చేస్తున్నారు.



అసాంఘిక కార్యకలాపాలపై కచ్చితమైన సమాచారం ఉంటే పోలీసులకు తెలుపాలని విజ్ఞప్తి చేశారు.

## కాణిపాక బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం




**పలమనేరు, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** పూతలపట్టు నియోజకవర్గం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం బ్రహ్మోత్సవాలకు విచ్చేయాలని పలమనేరు శాసనసభ్యులు అమర్నాథ్ రెడ్డిని ఆహ్వానించారు. ఆ మేరకు పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్, ఆలయ ఈవో గురుప్రసాద్ తదితరులు ఆదివారం వారి స్వగృహానికి విచ్చేసి ఆహ్వాన పత్రికను అందించారు. ఈ నెల 7 నుంచి 27 వరకు జరగనున్న కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద మంత్రోచ్ఛారణలతో ఆహ్వాన పత్రికను అమర్నాథ్ రెడ్డి దంపతులకు అందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాణిపాకం టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు దొరబాబు చౌదరి, కాణిపాక ఆలయ మాజీ చైర్మన్ మణి నాయుడు, మాజీ సర్పంచ్ మధు, పట్నం గోపి యాదవ్, యాదమరి సుభాష్ నాయుడు తదితరులు ఉన్నారు.

## పీర్జాదిగూడలో మేయర్ అమర్ సింగ్ పర్యటన



**మేడిపల్లి, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** వర్షాల కారణంగా పీర్జాదిగూడ మున్సిపల్ పరిధిలో రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 23, 26వ డివిజన్ లో ఆదివారం పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్ పర్యటించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన ఫిర్యాదులను అధికారులందరూ సమన్వయ పరుచుకుంటూ ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించేలా అధికారులు అప్రమతంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ భీమ్ రెడ్డి నవీన్ రెడ్డి, కౌడ పోచయ్య సీనియర్ నాయకులు పప్పుల అంజిరెడ్డి, అధికారులు, సిబ్బంది, కాలని వాసులు తదితరులు పాల్గొన్నారు.



గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పాలకుర్తి దర్దేపల్లి రోడ్డు లో ఉన్న రోడ్ డ్యామ్ వాగు ఉధృతంగా ప్రవహిస్తుండడంతో వాగును పరిశీలించి నాయకులకు సూచనలు చేసి ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ఝాన్సి రాజేందర్ రెడ్డి.
*-పాలకుర్తి, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):*

# ఘనంగా పవర్ స్టార్ జన్మదిన వేడుకలు

**శ్రీకాకుళం, సెప్టెంబరు 1 (నిఘా న్యూస్):** శ్రీకాకుళం జిల్లాలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. అఖిల భారత చిరంజీవి యువత వర్కింగ్ ప్రెసిడెంట్ తైక్వాండో శ్రీను ఆధ్వర్యంలో జిల్లా పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం అధ్యక్షులు గొర్లె కిరణ్ అండ్ టీం పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక బాపూజీ కళా మందిర్ వద్ద ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు.పవర్ స్టార్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని మెగా రక్తదాన శిబిరం, పర్యావరణ పరిరక్షణ కోసం మొక్కల పంపిణీ,మెగా డ్యాన్స్ పోటీలను ఏర్పాటు చేసారు. దీంతో ఒక్క రోజు ముందుగానే పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవ వేడుకలు మొదలైనట్లయ్యాయి.జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జన్మదినోత్సవం సందర్భంగా శ్రీకాకుళంలో ఆదివారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని, మొక్కలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని జనసేన పార్టీ నాయకులు, ప్రముఖ వైద్యులు డా.దానేటి శ్రీధర్ వ్యాపారవేత్తలు అంధవరపు ప్రసాద్, సంతోష్, బలభద్రుని రాజా, బహుజన నేత డా.కంఠ వేణు,వైశ్యరాజు మోహన్, సీనియర్ జర్నలిస్ట్ సుధీర్ వర్మ, సామాజిక వేత్త గిడుతూరి వెంకటేశ్వరరావు తదితరులతో కలసి ప్రారంభించారు. పవన్ కళ్యాణ్ అభిమాన సంఘం జిల్లా నేతలు గొర్లె కిరణ్, పి.కిరణ్ రెడ్డి, బడే మోహన్, భవానీ, పెయ్యల చంటిల సారధ్యంలో మెగా ఫ్యామిలీ అభిమానులు రక్తదానం చేసారు. శ్రీకాకుళం న్యూ బ్లడ్ బ్యాంక్ మేనేజర్ మణికంఠ ఆద్వర్యంలో సిబ్బంది రక్తాన్ని సేకరించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకులు



డా.దానేటి శ్రీధర్ మాట్లాడుతూ సినిమా రంగంలో పవర్ స్టార్ గా స్టార్ డమ్ దక్కించుకున్న పవన్ కళ్యాణ్ రాజకీయ రంగంలో అనతికాలంలోనే తనదైన స్థానాన్ని ప్రజల హృదయాలలో సంపాదించుకున్నారు. ఎన్.డి.ఏ.కూటమి ప్రభుత్వం ఏర్పాటులో కీలకంగా వ్యవహరించిన ఆయన డిప్యూటీ సిఎంగా సుపరిపాలనను అందించే చర్యలు చేపట్టారన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి పర్యావరణ పరిరక్షణకు పవన్ కళ్యాణ్ ఎంతో కృషి చేస్తున్నారన్నారు. పవన్ కళ్యాణ్ అభిమానులంతా కూడా విరివిగా మొక్కలు నాటి ఆయన ఆశయాలను నెరవేర్చేందుకు తమ వంతు పాత్ర పోషించాలన్నారు.పవన్ కళ్యాణ్ మరిన్ని పుట్టిన రోజులు చేసుకుని ప్రజలకి ఇంకా మంచి సేవలు అందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని డా.దానేటి శ్రీధర్ అన్నారు.ఈ సందర్భంగా వరం తనయులు వ్యాపారవేత్తలు అంధవరపు ప్రసాద్, సంతోష్ లు మాట్లాడుతూ మెగా ఫ్యామిలీ అభిమానులను ఎకతాటిపై జిల్లాలో నడిపిస్తూ అనేక సేవా కార్యక్రమాలను తైక్వాండో శ్రీను సారధ్యంలో నిర్వహించడం అభినందనయమన్నారు. డాన్స్ పోటీలలో తన ప్రతిభ చూపించిన దివ్యాంగుడు చందుకి ఐదు వేల నగదు పురస్కారాన్ని జనసేన నాయకులు డా.దానేటి శ్రీధర్ అందజేసారు. డాన్స్ పోటీలకి న్యాయ నిర్ణేతగా జోష్ శివ,అరసవల్లి మోహన్, సాయిబాబాలు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ కో-ఆర్డినేటర్ నాగభూషణరావు, ఈవెంట్ ఆర్గనైజర్ సాయిబాబా, నెక్స్ జెన్ కంప్యూటర్ సంస్థ అధినేత సిహెచ్ రఘునాధరావు, వ్యాపారవేత్తలు వైశ్యరాజు శ్రీవర్ధన్ సింహాద్రి కిరణ్ కుమార్ తంగుడు శ్యామ్, బరాటం సాగర్ ,ఎస్.వి.సి థియేటర్ మేనేజర్ రవి తదితరులు పాల్గొన్నారు. అలాగే జిల్లా పవన్ కళ్యాణ్ అభియాన సంఘం ప్రతినిధులు గొర్లె చంటి విజయ్ అంబేద్కర్ అబ్బాస్, దుండు అప్పన్న, చిన్నా, రమేష్, మణి,తో పాటు రామ్ చరణ్ యువత ప్రతినిధులు గోవింద్ పంకు మురళీ అల్లు అర్జున్ ఫ్యాన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు తైక్వాండో నవీన్, సాయిధరమ్ తేజ్ యువత అధ్యక్షుడు జోగిపాటి వంశీ, కిరణ్, వరుణ్ తేజ్ ఫ్యాన్స్ అధ్యక్షుడు శీర రాజులతో పాటు మెగా ఫ్యామిలీ హిరోల అభిమానులు పాల్గొన్నారు.



వరంగల్ నగరంలో గల 42 వ డివిజన్ లో ఆదివారం వర్షం కారణంగా తెలంగాణ కాలనీ మరియు లెనిన్ నగర్ కాలనీలలో మాజీ ఎమ్మెల్సీ కొండా మురళి నగర మేయర్ గుండు సుధారాణి 42వ డివిజన్ కార్పొరేటర్ గుండు చందన పూర్ణచందర్ కలిసి ముంపు ప్రాంతాలను సందర్శించారు. కాలనీవాసులు అందరూ ముంపు ప్రాంతాలను చూపెట్టడం జరిగింది కొండ మురళి మేయర్ కార్పొరేటర్ అధికారులు సమస్యను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు కాలనీ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

*-వరంగల్, సెప్టెంబరు 1 (నిఘా న్యూస్):*

## దౌర్జన్యం చేసి లాక్కున్న భూములపై విచారణ

### పదిహేను రోజుల్లోగా యాక్షన్ టేకెన్ రిపోర్ట్ ఇవ్వాలి



**పెబ్బేరు, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** వనపర్తి జిల్లాలో బిఆర్ఎస్ పార్టీ పాలనలో బిసి,ఎస్.సి,ఎస్.టి లకు సంబందించి గత నలభై సంవత్సరాలనుండి వివిధ పంటలు సాగుచేసుకొని జీవనం సాగిస్తున్న సామాన్య ప్రజలకు సంబందించిన భూములను అభివృద్ధి పేరిట న ష్ట ప రి హా రం చెల్లించకుండా దౌర్జన్యం చేసి, బెదిరింపులకు పాల్పడి అధికార అహంకారంతో పోలీసులను పెట్టి అరాచకాలకు పాల్పడిన గత మంత్రి, ఆనాటి కలెక్టర్ లపై బీసీ, ఎస్.సి,ఎస్.టి కులాలకు చెందిన కొందరి రైతులకు అప్పటి ప్రభుత్వాలు ఇచ్చిన పట్టాలు చూపినా వారి మాటను పెడ చెవిన పెట్టి అత్యంత దారుణ కాండకు పాల్పడి ఏవిధమైన నష్ట పరిహారం చెల్లించకుండా వారి పేరున ఉన్న భూములు లాక్కున్న విషయం పై రైతుల పక్షాన డాక్టర్ మురహరి బుద్దారం చేసిన పిర్యాదు పై జాతీయ ఎస్.టి.కమీషన్ విచారణ చేపట్టింది.

## నేడు మీకోసం.. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక



**తిరుపతి, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** సెప్టెంబర్ 2 వ తేది సోమవారం తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమాన్ని ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంటల వరకు నిర్వహించనున్నామని, ప్రజలు తమ సమస్యలపై అర్జీలు అందించవచ్చని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. గమనిక: అర్జీదారులు వినతిపత్రంతో పాటు ఆధార్ కార్డు జతపరిచి, పనిచేయు ఫోన్ నంబర్లను పొందుపర్చాలని కమిషనర్ తెలిపారు.

## ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలి

### వలిగొండ ఎస్సై మహేందర్



**వలిగొండ, సెప్టెంబరు 1 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ భారీ వర్షాల నేపథ్యంలో వలిగొండ పట్టణ మండల ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని ఎస్సై మహేందర్ కోరారు. శిథిలావస్థలో కూరుకుపోయిన ఇండ్లలో నివసించవద్దని విజ్ఞప్తి చేశారు. విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని బట్టలను ఇనుప వైర్లపై ఆరబెట్టకూడదన్నారు. రైతులు వ్యవసాయ బావుల వద్ద జాగ్రత్తగా ఉండాలన్నారు. అత్యవసరమైతే తప్ప బయటకు రాకూడదని సూచించారు.

## ప్రజానాట్యమండలి కళాకారులకు సన్మానం




**తిరుపతి, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** ప్రజానాట్యమండలి కార్యక్రమంలో టిడిపి బీసీ నాయకులు రాష్ట్ర సాధికార కమిటీ సభ్యులు జగన్నాథం పాల్గొన్నారు. ఆదివారం శ్రీకాళహస్తి పట్టణంలోజరిగినప్రజానాట్యమండలి కార్యక్రమంలో కళాకారులను ఆయన దృశ్యాలు వాళ్ళతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె ప్రాంతాలప్రజల పడుతున్న కష్టాలలో ఉపశమనం కోసం పుట్టుకొచ్చిన కళ జానపదం అని అటువంటి జానపద కళాకారులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని అందుకు ప్రభుత్వాలు తమ వంతు సహాయాన్ని అందిస్తాయని అలాగే కలలో ఒకటేనా సినీ పరిశ్రమలు ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కూడా ఓ కళాకారుడని కళాకారుని విలువలు తెలుసుకొనుట తప్పకుండా కళాకారులను ఆదుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా ప్రజానాట్యమండలి నాయకులను బీసీ నాయకులు జగన్నాథం దుశాల వాళ్ళ కప్పి అభినందిస్తూ సన్మానించారు.

# గాయత్రి బ్రాహ్మణ సంఘం 10వ వార్షికోత్సవం

### పలమనేరు ఎమ్మెల్యే ఎన్,అమర్ నాథ్ రెడ్డి

**పలమనేరు, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** పలమనేరు శ్రీ గాయత్రి బ్రాహ్మణ సంఘం 10వ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పలమనేరు శాసనసభ్యులు అమరనాథ రెడ్డి హాజరయ్యారు. గంగవరం మండలం కీలపట్ల పంచాయతీ కేంద్రంలో జరిగిన ఈ కార్యక్రమంలో తొలుత శ్రీ కోనేటిరాయ స్వామిని ఎమ్మెల్యే స్థానిక టిడిపి నాయకులతో కలిసి దర్శించుకున్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం అర్చకులు ఆయనకు తీర్థ ప్రసాదాలను అందించి ఆశీర్వదించారు. అనంతరం కీళ్లపట్ల గ్రామంలోని అన్నం సొసైటీ కళ్యాణ మండపం నందు వార్షికోత్సవ కార్యక్రమానికి వారు హాజరు కాగా బ్రాహ్మణ సంఘం నాయకులు వారికి ఘనంగా స్వాగతం తెలియజేశారు. బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న సమస్యలు, ఆలయాలలో ధూపదీప



నైవేద్యాలతో పాటు అర్చకులకు అందుతున్న గౌరవ వేతనం తదితర అంశాలపై సంఘ సభ్యులు ఎమ్మెల్యేకు వివరించి పలు సమస్యలను ఆయనకు విన్నవించారు. తదనంతరం మాట్లాడిన ఆయన బ్రాహ్మణ సంక్షేమానికితన వంతు కృషి చేస్తానని, బ్రాహ్మణ కార్పొరేషన్ ద్వారా వారిని ఆదుకోవాలనే ఆలోచన చేసింది తెలుగుదేశం ప్రభుత్వం అన్నారు. స్థానికంగా బ్రాహ్మణ సంఘ సభ్యులకు తలెత్తె సమస్యలను పరిష్కరించేందుకు ఎప్పుడు సిద్ధంగా ఉంటానని హామీ ఇచ్చారు. అనంతరం బ్రాహ్మణ సంఘ అభ్యున్నతికి తోడ్పడి విశేష సేవలు అందించిన బ్రాహ్మణ పెద్దలను సన్మానించారు. అదేవిధంగా అన్నం సొసైటీ కళ్యాణ మండపానికి సహకరించిన దాతలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు కిషోర్, చంద్రమౌళి,వైకె రెడ్డప్పతో పాటు స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్, టిడిపి నాయకులు సోమశేఖర్ గౌడు,ప్రతాపరెడ్డి, ప్రసాద్ నాయుడు, వేణు, రాము రవిలతో పాటు పట్టణ నాయకులు కుట్టి, గిరిబాబు మదన్, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

# ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్

**వలిగొండ, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర సాధన కోసం కొట్లాడిన ఉద్యమకారులను గుర్తిస్తామని మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారంగా హామీలను అమలు చేయాలని ఆదివారం భువనగిరి జిల్లా కేంద్రంలో చైతన్య యాత్ర కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహంకు పూల మాలవేసి పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ మాట్లాడుతూ జార?ండ్ రాష్ట్రంలో అమలు చేస్తున్నట్లుగానే మన ప్రభుత్వం కూడా అమలు చేయాలని అన్నారు ప్రభుత్వం ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేసి 250 గజాల ఇంటి స్థలం తో పాటు 25 వేల రూపాయల పెన్షన్ హెల్త్ కార్డు బస్సు పాసు మిగతా రాయితీలు కల్పించి ఉద్యమకారుల న్యాయం చేయాలని అలాగే ఉద్యమంలో పనిచేసి నష్టపోయి కేసులు కానటువంటి ఉద్యమకాలను గుర్తించడానికి ఒక కమిటీ వేయాలని ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ఈనెల 27న సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్ లో జరుగు ఆత్మీయ ఘన సన్మానం కార్యక్రమాన్ని ఉద్యమకారులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన అన్నారు. భువనగిరిలో స్వరాజ్ షోరూమ్ దగ్గర నుండి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు కార్లలో ర్యాలీతో వెళ్లడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షులు సంగిశెట్టి క్రిస్టఫర్



కార్యక్రమానికి అధ్యక్షత వహించగా రాష్ట్ర కమిటీ మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి ప్రధాన కార్యదర్శి పటోళ్ల సురేందర్ రెడ్డి జానకి రెడ్డి గగన్ కుమార్ నెట్టెం భాస్కర్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి నియోజకవర్గ అధ్యక్షులు జోగు అంజయ్య మారగొని శ్రీనివాస్ గౌడ్ మంటి రమేష్ శీలం స్వామి. మల్లం వెంకటేశం గంధంమల్ల మల్లమ్మ ఈ తాప మల్లేశం రాంబాబు దయానంద్ భూపాల్ అవినాష్ మరుగన్ శ్రీనివాస్ నోముల శంకర్ కదిరేని స్వామి మంటి లింగం శంకర్ ఐటిపాముల పుష్ప గంధ మల్ల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.-

## మూసి పరిసరాలను పరిశీలించిన ఎమ్మెల్యే



**వలిగొండ, సెప్టెంబరు 1 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షం దాటికి వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. భువనగిరి నియోజకవర్గం ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి. పోచంపల్లి, బీబీనగర్, రెవెన్యూ ఇరిగేషన్ పోలీస్ అధికారులతో కలిసి బీబీనగర్ మండలం రుద్రవెల్లి గ్రామంలోని మూసీ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. మూసి పరిసర ప్రాంతాల రైతులు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు హైదరాబాదులో భారీ వర్షం దాటికి మూసి వాగు ఉప్పొంగి ప్రవహిస్తుందని లో లెవెల్ పై నుండి వరద నీరు వెళ్లడం కారణంగా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు అత్యవసర సమయాల్లో అధికారుల సహాయం తీసుకోవాలని భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరారు.

## రోజాపై కేసు నమోదు చేయాలి

- కోట్ల రూపాయలు దోచేసిన సజ్జల అనుచరుడు వైసీపీ మాజీ ఎంపీ భాగోతాన్ని త్వరలో బయటపెడతాము
- జనసేన నేత కిరణ్ రాయల్ డిమాండ్



**తిరుపతి, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** ప్రపంచంలోనే అతి పవిత్ర పుణ్యక్షేత్రం తిరుమల, తిరుపతి దేవస్థానం శ్రీవారి సన్నిధిలో హత్యలు, అత్యాచారాలంటూ మాట్లాడిన.. రోజాపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని జనసేన నేత కిరణ్ రాయల్ డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన విలేకరులను సమావేశపరిచి మాట్లాడుతూ ఏపీలో గత వైసిపి ప్రభుత్వం చే బాధింపబడ్డ ముంబై నటి కాదంబరి జత్వానికి గత మంత్రి రోజా ఎందుకు మద్దతు ఇవ్వలేదని ప్రశ్నించారు. రాజకీయాల్లో రోజా హుందాగా వ్యవహరించాలన్నారు. రోజా రాజకీయ జీవితం ముగిసిందని విమర్శించారు, తమిళనాడురాజకీయాల్లోనూరోజాను అసహ్యించు కుంటున్నారన్నారు. గత ఎన్నికల్లో ఈవీఎంలు ట్యాంపరింగ్ జరిగినట్లు రోజా చేస్తున్న రాద్ధాంతం హాస్యాస్పదమన్నారు. టీటీడీ పాలక మండలి సభ్యునిగా పదవి తీసిస్తామని కోట్ల రూపాయలు దోచేసిన సజ్జల అనుచరుడు వైసీపీ మాజీ ఎంపీ భాగోతాన్ని త్వరలో బయటపెడతానని కిరణ్ మీడియాకు తెలిపారు. ఈనెల 2వ తేదీ సోమవారం జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్పుట్టినరోజునుఓపండగవాతావరణంగా జరుపుకుంటామ న్నారు. ట్రెండ్ సెట్ చేయాలంటే ఒక్క పవన్ కళ్యాణ్ అభిమానులకే సాధ్యమన్నారు. తమ జనసే నాని బర్త్ నాడు హోర్డింగులు, బ్యానర్లు వద్దని పవన్ కళ్యాణ్ చెప్పినందున.. సోమవారం తిరుపతిలో పవన్కళ్యాణ్ పిలుపుమేరకు మొక్కలు నాటుతామన్నారు నగరంలోని రహదారుల వెంట, ప్రధాన ప్రాంతాల్లో మొక్కలు నాటుతామన్నారురాగి, జొన్న, నేరేడు లాంటి పదివేల మొక్కలను నాటుతున్నట్లు తెలియజేశారు. మొక్కలు నాటాలనుకునేవారు జనశ్రేణులను సంప్రదించాలని పిలుపునిచ్చారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుంటామని భవిష్యత్ తరాల కోసం మొక్కలు నాటు దామని పిలుపునిచ్చారు. ఈ మీడియా సమావేశంలో.. హేమ కుమార్, సుమన్ బాబు, శ్రీనివాసులు,ఆది, సాయి దేవ్, కిషోర్, వజీర్ భాషా, సుధా, సిద్ధు, భాను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జనసేనాని జన్మదిన వేడుకలు

### రాయలసీమలో జనసేనను విస్తరింప చేయాలి

### ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** రాయలసీమలోని ప్రతి నియోజకవర్గం లో జనసేన పార్టీని విస్తరింప చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. రాష్ట్ర దశ,దిశను నిర్దేశించే ఏకైక నాయకుడు పవన్ కళ్యాణ్ అని ఆయన అన్నారు. జనసేన అధ్యక్షులు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ముందస్తు జన్మదిన వేడుకలు తిరుపతిలోని ఓ ప్రైవేట్ కళ్యాణ మండపంలో వేడుకగా జరిగాయి. జనసేన నాయకులు వూసా మాధవ రావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. ముఖ్యఅథిగా హాజరైన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కేక్ కట్ చేసి పవన్ కళ్యాణ్ కు ముందస్తు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదులో ఎక్కువ మందిని చేర్పించిన వారికి షీల్డ్ ఇచ్చి సన్మానించారు. ఆరణి మదన్ మోహన్ 1047 మందిని చేర్పించి మొదటి స్థానంలో నిలవగా ఆయన స్థానంలో ఆరణి శివకుమార్ షీల్డ్ అందుకున్నారు. దినేష్ జైన్ 1011 మందని చేర్చి రెండో స్థానంలో రిటైర్డ్ తహశిల్దార్ నరసింహులు నాయుడు 771 మందిని చేర్పించి మూడోస్థానంలో 522మందిని చేర్పించి ఆముదాల వెంకటేష్ రాయల్ నాలుగో స్థానంలో 505 మందిని పార్టీలో చేర్పించి వూసా మాధవ రావు ఐదో స్థానంలో నిలిచి ఎమ్మెల్యే నుంచి షీల్డ్ అందుకున్నారు. జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదులో రాయలసీమలో తిరుపతి మొదటి స్థానంలో నిలవడం వెనుక జనసైనికుల పట్టుదల సంతోషాన్నిచ్చిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్షులు డాక్టర్ హరిప్రసాద్, ఆరణి శివ కుమార్, కిరణ్ రాయల్, రాజా రెడ్డి, కీర్తన, ఆకేపాటి సుభాషిణి, ముక్కు సత్యవంతుడు, నైనార్ శ్రీనివాస్, కార్పోరేటర్ సత్యనారాయణ, రాజేష్ ఆచ్చారి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# తెలుగువారికి గుర్తింపు తెచ్చిన చంద్రబాబు

- రాష్ట్ర టిడిపి నేత ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు
- చంద్రబాబు తొలిసారి ముఖ్యమంత్రి అయ్యి 30 సంవత్సరమ

**రంగన్నగూడెం, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసి ఈ రోజుకు 30 సంవత్సరములు అవుతున్న నేపథ్యం లో చంద్రబాబు సూచనలు మేరకు సేవా కార్యక్రమములో భాగంగా ఆదివారం సాయంత్రం రంగన్నగూడెంలోని కమ్యూనిటీ హాల్ లో రంగన్నగూడెం గ్రామానికి చెందిన ఎనిమిదవ తరగతి లో నేషనల్ మెరిట్ మీన్స్ స్కాలర్ షిప్ (యన్ యమ్ యమ్ యస్) కు జాతీయ స్థాయిలో అర్హత సాధించిన మందపాటి నాగతేజశ్రీ, దారం కమలశ్రీ లకు రంగన్నగూడెం రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన ఎన్.ఆర్.ఐ లు తుమ్మల రాంబాబు, ఆళ్ళ నాగేంద్ర వరప్రసాద్ సౌజన్యంతో ఒక్కొక్కరికి 10,000 రూపాయలు పారితోషికం చెక్కు రూపంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ కసుకుర్తి రంగామణి, రాష్ట్ర టి.డి.పి నేత, ఆర్.ఆర్.డి.ఎస్ కార్యదర్శి ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు, ఎన్.ఆర్.ఐ ఆళ్ళ నాగేంద్ర వరప్రసాద్, ఎమ్.పి.సి.ఎస్



అధ్యక్షులు మొవ్వా శ్రీనివాసరావు చేతుల మీదుగా ఈ చెక్కులను అందజేశారు. ఈ సందర్భముగా ఆళ్ళ వెంకట గోపాలకృష్ణారావు మాట్లాడుతూ సిఎం చంద్రబాబు వంటి నాయకుడు రాష్ట్ర ప్రజలకు దొరకడం అదృష్టమని, ఆయన విధానాలను నేడు అనేక రాష్ట్రాలు అనుసరిస్తున్నాయని రాష్ట్రాన్ని ప్రగతి పథంలో నడపడం, తెలుగువారికి ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తేవడంలో ఆయనకు ఆయనే సాటి అన్నారు. ఈ కార్యక్రమములో ఎస్.ఎమ్.సి చైర్మన్ నత్తా అబ్రహాం, గ్రామ ప్రముఖులు కసుకుర్తి వెంకట నరశింహారావు, మొవ్వా తాతారావు, కొలుసు గంగాజలం, కనకవల్లి యాకోబు, కసుకుర్తి అర్జునరావు, మందపాటి లక్ష్మణరావు, దారం ఇస్సాక్, కనకవల్లి శేషగిరిరావు, యం.పి.యు.పి పాఠశాల ఉపాధ్యాయులు బి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా వైద్య శిబిరంలో ఎమ్మెల్యే అరణీ

### అస్టర్ నారాయణాదు అందరూ ఆరోగ్యంగా ఉందాం

### పార్టీలకతీతంగా వినాయకన ఉత్సవాలను నిర్వహిద్దాం

**తిరుపతి, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** తిరుపతి మున్సిపల్ ప్రకాశం పార్క్ లో ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్ వారి ఉచిత మెగా మెడికల్ క్యాంపులో తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పాల్గొన్నారు. ఆదివారం స్థానిక మున్సిపల్ ప్రకాశం పార్క్ లో ఏర్పాటు చేసిన ఉచితంగా మెడికల్ క్యాంపులో పాల్గొనేందుకు విచ్చేసిన ఎమ్మెల్యే అంతకుముందు మున్సిపల్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులు జగన్నాథం మిత్రబృందంతో కలిసి ఆయన వాకింగ్ చేశారు. ఈ సందర్భంగా పాల్గొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెడికల్ క్యాంపు ఉద్దేశించి మాట్లాడుతూ సమాజంలోని ప్రజలు అనేక సమస్యలతో సతమతమవుతోంది వారి దినచర్యల పనులు ను ఉద్దేశించి ఆలోచిస్తూ అనారోగ్యాలకు గురి అవుతున్నారని ఇలాంటి సమయాలలో అస్టర్ నారాయణద్రి హాస్పిటల్ వారు ఉచిత మెగా క్యాంపు ను నిర్వహించడం వారి గొప్పతనం అని వారికి కృతజ్ఞతలు తెలిపారు, అలాగే ప్రజలు అందరూ ఆరోగ్యంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ ఇంకొకళ్లకు చెప్పుతూ వాకింగ్ గా మరియు యోగా వంటివి దినచర్యలో భాగంగా ప్రతి ఒక్కరూ చేయాలని అప్పుడే అందరూ ఆరోగ్యంగా ఉంటారని అన్నారు,ఈ సందర్భంగా తిరుపతిలోని పార్కులను అన్నింటిని అభివృద్ధి చేసి అందరూ వాకింగ్కు వచ్చే విధంగా పార్కులను తీర్చిదిద్దామని హామీలు ఇచ్చారు,ఈ సందర్భంగా టిడిపి బీసీ నాయకులు రాష్ట్ర సాధికార కమిటీ సభ్యులు జగన్నాథం మాట్లాడుతూ



తిరుపతి పట్టణ ప్రజలందరూ ఆరోగ్యంగా ఆనందంగా ఉండాలంటే ప్రతి ఒక్కరూ వాకింగ్ చేసి అలాగే యోగ చేసి మరి కొంతమంది ఎక్సర్సైజులు చేసి తమ ఆరోగ్యాలను కాపాడుకుంటున్నారని, ఇలాంటి తరుణంలో పార్కులను అభివృద్ధి చేసి మరింత ఆహ్లాదకరమైన ఆనందకరమైన వాతావరణంలో ప్రజలు అందరూ వాకింగ్ కు వచ్చేదానికి ఆనందంగా వస్తారని కనుక వార్తలు అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రానున్న వినాయక చవితిని దృష్టిలో ఉంచుకొని తిరుపతిలోని పలు పార్టీ నాయకులకు పార్టీలకు అతీతంగా తిరుపతి పట్టణాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రజలు అందరూ ఆనందంగా వినాయక చవితిని జరుపుకునేలా వినాయక సాగర్ ను అభివృద్ధి చేసి అందులో నీలి నింపి సాగర్ పార్క్ ను మరింత అభివృద్ధి చేసి ప్రతి ఒక్క పార్టీ నాయకులు తమ వంతు కృషి అందించి వినాయక నిమర్జనం కమిటీకి సహకరించాలని అలాగే వినాయక చవితి పండుగను విజయవంతంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు.

# పంట నష్టాన్ని అంచనా వేయండి

- డ్రెయిన్ కాలువలు క్లియర్ చేసి నీటి నిల్వలు మళ్లించండి
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



**శ్రీకాకుళం, సెప్టెంబరు 1 (నిఘా న్యూస్):** రాష్ట్ర వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల వల్ల ఏర్పడే పంట నష్టం అంచనా వేయాలని, పంట నష్టం అదుపు చేసేందుకు ప్రత్యేక చర్యలు వేగవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అధికారులను ఆదేశించారు. ఆదివారం ఉదయం నుంచి సాయంత్రం వరకు పలు మార్లు వ్యవసాయ,పశుసంవర్ధక, మత్స్య శాఖల అధికారులతో మంత్రి అచ్చెన్నాయుడు అత్యవసర సమీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ డ్రెయిన్ కాలువలు క్లియర్ చేసి నీటి నిల్వలు మళ్లించాలని, వరద కారణంగా మృతి చెందిన పశు ససంపద నష్టం అంచనా వేయాలని పేర్కొన్నారు. వర్షాలకు ప్రాథమిక అంచనా ప్రకారం రాష్ట్రంలో గేదెలు, ఆవులు -14, కోళ్లు- 5000, గొర్రెలు, మేకలు-4 మృతి చెందినట్లు అధికారులు మంత్రి అచ్చెన్నాయుడుకి తెలియచేశారు. పశువులు మృత్యువాత పడకుండా అవసరం మేరకు అధికారులు, సిబ్బంది మందులతో వరద ప్రాంతాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఏలూరు, పల్నాడు జిల్లాలో కొంత మేర ఇన్ లాండ్ చెరువులకు, పడవలు, నెట్ లకు నష్టం వాటిల్లిందని మత్స్య అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 29,259 పడవలు సముద్రంలో వేటకు వెళ్లకుండా ఒడ్డునే ఉన్నాయని వెల్లడించారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ, పశుసంవర్ధక, మత్స్య శాఖల కాల్ సెంటర్లు కొనసాగించాలని, ఆయా జిల్లాల కాల్ సెంటర్ల ద్వారా ఎప్పటికప్పుడు రైతులకు, మత్స్యకారులను సూచనలు ఇవ్వాలని, నష్టం అదుపు చేసేందుకు కృషి చేయాలని పేర్కొన్నారు. పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది సెలవులు పెట్టకుండా రైతులకు అండగా నిలవాలని కోరారు. ముంపునకు గురయిన పంటల పునరుద్ధరణకు పంట సలహాలు మరియు తెగుళ్ళు, వ్యాధుల సూచనాత్మక నియంత్రణ చర్యలు చేపట్టవలసినదిగా ఆదేశాలు జారీ చేశారు. రైతు సేవా కేంద్రం (గ్రామం), మండల, జిల్లా స్థాయి అధికారులు పంట క్షేత్రాలను పరిశీలించాలన్నారు. పొలాల్లోని అదనపు నీటిని బయటకు తీయడానికి మరియు పంట నష్టాన్ని తగ్గించడానికి దారులను సిద్ధం చేయాలని, ముంపు ప్రాంతాల్లో అత్యవసర సేవల్లో అవసరం మేరకు ఇతర శాఖలకు వ్యవసాయ అనుబంధ శాఖల సిబ్బంది సహాయ సహకారాలు అందించాలని సూచించారు.



పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 7వ డివిజన్ కార్పొరేటర్ చంద్రకళ చంద్ర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ షిరిడి సాయి దత్త క్షేత్రము శతచండీ హోమంలో మేడ్చల్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్, పిఎంసి మేయర్ అమర్ సింగ్, డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, పిఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.
– పీర్జాదిగూడ, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):

## అలుగు పోసిన చెరువును పరిశీలించిన ఎమ్మెల్యే



**ఇల్లందు, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** భారీగా కురుస్తున్న వర్షాల వల్ల ఇల్లందులపాడు చెరువు అలుగు పడటంతో అలుగు నీరు ఉధృతంగా ప్రవహిస్తున్న తీరును పరిశీలించిన ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య.ఈ కార్యక్రమంలో మడుగు సాంబమూర్తి. మున్సిపల్ చైర్మన్ దమ్మలపాటి వెంకటేశ్వర్లు వైస్ చైర్మన్ జానీ పాషా కౌన్సిలర్ కటకం పద్మావతి డీఎస్పీ చంద్ర భాను సీఐ సత్యనారాయణ మున్సిపల్ కమిషనర్ యాదగిరి వార్డు కౌన్సిలర్ నవీన్, ఆజం తదితరులు పాల్గొన్నారు.

## వినాయక మండపాలకు సింగిల్ విండో అనుమతులు

- వినాయక మండపాలలో రాత్రిళ్ళు హుండీని ఉంచకూడదు
- మట్టి గణపతులను మాత్రమే వినియోగించాలని విజ్ఞప్తి
- శ్రీకాకుళం జిల్లా ఎస్పీ మహేశ్వర రెడ్డి



**శ్రీకాకుళం, సెప్టెంబరు1 (నిఘా న్యూస్):** వినాయక చవితి ఉత్సవాలకు సంబంధించిన అన్ని రకాల అనుమతులు మంజూరు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ విండ్ విధానమును ప్రజల్లోకి అందుబాటులోకి తీసుకువచ్చి సులభతరం చేసిందని శ్రీకాకుళం జిల్లా ఎస్పీ కె.వి. మహేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టర్ ఆఫ్ పారిస్, కృత్రిమ రంగులు ఉపయోగించిన విగ్రహాలను పర్యావరణ పరిరక్షణ నిమిత్తం ఉపయోగించరాదని, మట్టితో తయారు చేసిన విగ్రహాలను ఉపయోగించవలెనని సూచన చేయడమైనది. హుండీ రాత్రి పుట మండపంలో ఉంచ రాదు. కమిటీ సభ్యులు రాత్రి సమయంలో మండపం వద్ద కాపలాగా ఉండాలి, నిర్వాహకులు సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## పొంగి పొర్లుతున్న హల్ది వాగు

### అప్రమత్తంగా ఉండాలని హెచ్చరిక



**తూప్రాన్, సెప్టెంబర్ 1(నిఘా న్యూస్):** మెదక్ జిల్లా తూప్రాన్ మండల కేంద్రం కిష్టాపూర్ సమీపంలోని హల్దివాగు తీవ్ర ఉధృతి దాల్చింది. రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలు, తూప్రాన్ మండల ఎగువ ప్రాంతం నుండి భారీగా వరదనీరు రావడంతో పొంగిపొర్లు తున్నది. పోలీసులు, రెవెన్యూ అధికారులు ఈ ప్రాంతంలో ప్రమాద హెచ్చరికలు జారీ చేయడం జరిగింది. బాటసారులు వాహనదారులు ఇటు వైపు రాకుండా సూచనలు పాటించాలని అధికారులు కోరారు.

### ప్రమాదపు అంచున ఆబోతుపల్లి వాగు వంతెన

తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని ఆబోతుపల్లి సమీపంలో గల దిగువ భాగంలో ఉన్న చిన్న వంతెన ప్రమాదపు అంచున ఉన్నది. ఈ వంతెనదారి గత వర్షాకాలంలో కొంతమేర సారికే పడి కొట్టుకు పోవడం జరిగింది. ఇప్పుడు ఎగువ ప్రాంతం నుండి వరద ఉధృతి రావడంతో కొట్టుకుపోయే ప్రమాదం ఉందని ఇటువైపుగా వెళ్లే ప్రయాణికులు వాహనదారులు, బాటసారులు అప్రమత్తంగా ఉండాలని పోలీస్, రెవెన్యూ సిబ్బంది బారికేడ్లు అడ్డంగా పెట్టారు.

## స్మశాన వాటిక కబ్జాపై ఎంపీ ఈటల కు ఫిర్యాదు

### నెరేడ్ మెట్ గౌడ సంఘం నాయకులు



**మల్కాజిగిరి, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి సర్కిల్ నెరేడ్ మెట్ గౌడ్ సంఘం స్మశాన వాటిక అభివృద్ధి కోసం ఆ సంఘం సభ్యులు ఎంపీ ఈటెల రాజేందర్‌ను కలిసారు. ఆదివారం ఆయన క్యాంప్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. గతంలో మల్కాజిగిరి జిహెచ్ఎంసి స్మశాన వాటిక అభివృద్ధికి నిధులు కేటాయించడం జరిగిందని అభివృద్ధి పనులు జరుగుతున్న సమయంలో కొందరు కబ్జాదారులు కాలనీ వాసులుతో కలిసి జిహెచ్ఎంసి అధికారుల పై కోర్టుకు వెళ్లి స్టే తీసుకోవడం, స్మశాన వాటిక అభివృద్ధి పనులను ఆపేయడం జరిగిందని ఈటలకు గౌడ సంఘం నాయకులు వివరించారు. దీనిపై ఎంపీ స్పందించి త్వరలోనే స్మశాన వాటిక అభివృద్ధి కోసం ఎలాంటి చట్టపరమైన ఆటంకాలు లేకుండా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌడ్ సంఘం టి.నరేందర్ గౌడ్, డాక్టర్ నరసింహ గౌడ్, టి పవన్ కుమార్ గౌడ్, ఎం.శ్రీకాంత్, జై అభిషేక్ గౌడ్, జి.జాంగిర్ గౌడ్, కే.శ్రీధర్ గౌడ్, జై లక్ష్మణ్ గౌడ్, జి.ప్రవీణ్ గౌడ్, టి.సందీప్ గౌడ్ ఉన్నారు.

### నాలుగు వందల కోట్లతో...

# జాతీయ రహదారిపై బ్రిడ్జిలను పూర్తి చేస్తాం

- నేలకొరిగిన ఐదు వందల వృక్షాలు
- ఇటువంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు
- భారీ వర్షంలో ములుగు జిల్లాను సందర్శించిన మంత్రి సీతక్క






**ములుగు, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** జిల్లా కేంద్రంలోని సమ్మక్క సారలమ్మ తాడ్వాయి మండలంలో శనివారం రాత్రి భారీ వర్షం కురవడంతో జనగాలంచ వాగు ఉధృతిభారీ వర్షాల వలన తాడ్వాయి మండలం163వ జాతీయ రహదారి మొండలతోగు జనగాలంచ వాగు వరద ఉధృతికి కొట్టుకు పోయిన రోడ్డుకు పక్కనే మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న కొండపర్తి, గ్రామాన్ని. మేడారం జంపన్న వాగు వరద ఉధృతిని ఆదివారం పంచాయితీ రాజ్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర జిల్లా ఎస్పీ శబరీష్, తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు స్వీయ రక్షణ పాటిస్తూ అప్రమత్తంగా ఉండాలని, ముంపు ప్రాంతంలో ఉండే ప్రజలు వెంటనే దగ్గరలోనే సురక్షిత ప్రాంతాలకు ఎత్తైన ప్రదేశాలకు వెళ్లాలని సీతక్క తెలిపారు. ప్రజలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఇంట్లో నుండి బయటకు రావద్దని, అదేవిధంగా విద్యుత్ స్తంభాలకు, విద్యుత్ తీగలకు దూరం పాటించాలని అన్నారు. ముఖ్యంగా మేడారం తాడ్వాయి, రహదారిపై గాలివాన బీభత్సానికి సుమారు 500 వృక్షాలు రహదారికి అడ్డంగా పడి పోవడంతో వాహనకు అంతరాయం ఏర్పడిందని వెంటనే జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో చెట్లను తొలగించి రవాణా పునరుద్ధరించడం జరిగిందని తెలిపారు. ఎవరు కూడా వాగులను వంకులను తక్కువ అంచనా వేసి దాటే ప్రయత్నం చేయకూడదని వాగుల వద్ద ఉండే అధికారులకు సహకరించాలని కోరారు. పకృతి విపత్తు సమయంలో రాజకీయాల పతీతంగా ప్రతి ఒక్కరూ మానవతా దృక్పథంతో సహాయ సహకారాలు అందిస్తూ స్థానిక యువత. రాజకీయ నాయకులు. ప్రజాప్రతినిధులు.ప్రజల ప్రాణాలు కాపాడడంలో అండగా నిలవాలని కోరారు. రాబోయే సంవత్సరంలో జనగాలంచవాగు, గుండ్ల వాగు, అదేవిధంగా కటక్షపురం,మీద ఉన్న వాగు ఈ నేషనల్ హైవే కోసం 400 కోట్ల రూపాయలు శాంక్షన్ అయి ఉన్నాయని అన్నారు. ఈ నాలుగు వందల కోట్ల రూపాయలతో నేషనల్ హైవే పై మీద ఉన్న బ్రిడ్జిలను అన్నిటిని పూర్తిచేస్తామని ఆమె తెలిపారు,రాబోయే కాలంలో ఇటువంటి ప్రాబ్లం రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ఇప్పటికే ప్రతి మండలానికి ఐదుగురు అధికారులతో ఫ్లడ్ మానిటరింగ్ కమిటీని ఏర్పాటు చేశామని తెలిపారు. అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలకు అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి ఎం హెచ్ ఓ డాక్టర్ ఆలెం అప్పయ్య, డి.ఎస్.పి రవీందర్, స్థానిక తాసిల్దార్ రవీందర్, జాతీయ రహదారి ఇంజనీరింగ్ అధికారులు, పస్రా సీఐ రవీందర్, స్థానిక ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### ముగ్గురు పిల్లలను చంపి...

# ఆత్మహత్య చేసుకున్న తల్లి


- రుద్రారంలో విషాదం.. పిల్లలకు విషమిచ్చి, ఉరేసుకున్న తల్లి
- ఆర్థిక ఇబ్బందులు, భర్త వేధింపులతో వైరాగ్యం
- ముగ్గురు పిల్లలు మూడేళ్ల లోపే, వారిలో ఇద్దరు కవలలు






రుద్రారం, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్): సంగారెడ్డి జిల్లా రుద్రారం గ్రామంలో దారుణం చోటుచేసుకుంది. ఓ తల్లి తన ముగ్గురు పిల్లలకు విషమిచ్చి తాను ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆర్థిక సమస్య, భర్త వేధింపులకు నలుగురు ప్రాణాలు బలయ్యాయి. ఇంటి పెద్ద అనారోగ్యం బారిన పడటంతో పాటు నిత్యం మద్యానికి బానిసై వేధింపులకు గురి చేయడంతో ముక్కుపచ్చలారని ముగ్గురు పిల్లల్ని చంపి మహిళా ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామపంచాయతీ పరిధిలో ఆంజనేయులు(33) అనే వ్యక్తి తన భార్య ముగ్గురు పిల్లలతో కలసి బైక్ మెకానిక్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. అయితే ఆంజనేయులు మద్యానికి బానిస కావడంతో అతని రెండు కిడ్నీలు ఫెయిల్ అయ్యాయి. ఆంజనేయులు గత కొన్ని రోజులుగా ఆసుపత్రిలో చికిత్స పొందుతుండడంతో చికిత్సకు డబ్బులు లేక ఆర్థిక సమస్యలతో ఆ కుటుంబం సతమతమవుతున్నట్టు తెలుస్తోంది. దానికి తోడు అనారోగ్యంతో ఉన్న నిత్యం మద్యం తాగి భార్యను తీవ్రంగా వేధిస్తుండడంతో తీవ్ర మనస్థాపానికి గురైన ఆంజనేయులు భార్య సావిత్రి(28), తన పిల్లలు చైత్ర(3), జస్వంత్ (1), చిన్మయి (1) లకు విషమిచ్చి చంపి తాను ఉరేసుకొని ఆదివారం ఆత్మహత్య చేసుకుంది. ముగ్గురు చిన్నారులతో కలిసి తల్లి ఆత్మహత్య చేసుకోవడంతో రుద్రారం గ్రామంలో విషాదఛాయలు అలముకున్నాయి. స్థానికులు పోలీసులకు సమాచారం అందివ్వడంతో ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాలను పటాన్ చెరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## సెప్టెంబర్ 1న... సిపిఎస్ ఉద్యోగుల విద్రోహ దినం



**శ్రీకాకుళం, సెప్టెంబరు 1 (నిఘా న్యూస్):** సిపిఎస్, జీ.పి.ఎస్.రద్దు చేసి ఓ.పి.ఎస్.అమలు చేయాలని కోరుతూ సెప్టెంబరు ఒకటవ తేది ఉద్యోగుల విద్రోహ దినంగా భావిస్తూ ఏపి.సి.పి.ఎస్.ఇ.ఏ ఆధ్వర్యంలో రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చన్నాయుడు తోపాటు పలువురు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు అందించారు.ఆదివారం వ్యవసాయ శాఖామంత్రి కింజరాపు అచ్చన్నాయుడు, ఇచ్ఛాపురం ఎమ్మెల్యే బెందాళం అశోక్ బాబు, నరసన్నపేట ఎమ్మెల్యే బగ్గు రమణ మూర్తి,శ్రీకాకుళం ఎమ్మెల్యే గొండు శంకర్, ఆముదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్,కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు వినతి పత్రాలు అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు రెడ్డి సూరిబాబు మాట్లాడుతూ 2024 సాధారణ ఎన్నికల్లో సంవత్సరం లోపు సిపిఎస్ సమస్యకు పరిష్కారం చూపిస్తామని, ఉద్యోగులకు పథకం తీసుకొస్తామని ప్రభుత్వ పెద్దలు హామీ ఇచ్చిందన్నారు. ఉపాధ్యాయులు తమకు అండగా నిలిచారు. ఉద్యోగుల ఆకాంక్ష ఓపిఎస్ విధానం. కాబట్టి వీలయినంత త్వరగా దీనిపై ఒక రోడ్ మ్యాప్ ప్రకటించి, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని విన్నవించుకుంటున్నాం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.పి.సి.పి.ఎస్.ఈ.ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు రెడ్డి సూరిబాబు, శ్రీకాకుళం జిల్లా ప్రధాన కార్యదర్శి తలగాన.చంద్ర శేఖర్, జిల్లా ఆర్థిక కార్యదర్శి బడాన రాజు, జిల్లా ఉపాధ్యక్షులు ఉదేపురం శ్రీనివాసరావు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# అన్ని జ్వరాలు డెంగ్యూ జ్వరాలు కావు

### శిశు వైద్య నిపుణులు డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి



**తాండూరు, సెప్టెంబరు 1(నిఘా న్యూస్):** అన్ని జ్వరాలు, డెంగ్యూ వ్యాధి జ్వరాలు కావనే విషయాన్ని ప్రజలు అర్థం చేసుకుని, ధైర్యంగా ఉండాలని చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ అనిల్ కుమార్ రెడ్డి ప్రజలకు భరోసా కల్పించారు. వర్షాలు అధికంగా కురుస్తున్నాయి. కావున దోమల కాటుకు గురికాకుండా ప్రతి ఒక్కరు ఆరోగ్య జాగ్రత్తలు మాత్రం తప్పని సరిగా పాటించాలని స్పష్టంగా వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎడిస్ దోమ కాటు వలన డెంగ్యూ సంక్రమిస్తుందని తెలిపారు. డెంగ్యూ వ్యాధిలో మూడు స్థాయిలు ఉంటాయని పేర్కొన్నారు. మొదటి స్థాయి డెంగ్యూ ఫీవర్, రెండవ స్థాయి డెంగ్యూ హిమరైజటిస్ ఫీవర్, మూడవ స్థాయి డెంగ్యూ షాక్ సిండ్రోమ్ అని మూడు స్థాయిలో డెంగ్యూ వ్యాధులు ఉంటాయని వివరించారు. డెంగ్యూ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే డాక్టర్లను సంప్రదించడం ఉత్తమమైన మార్గమని హితవు పలికారు. మొదటి స్థాయి సాధారణ డెంగ్యూ (డెంగ్యూ ఫీవర్) 95శాతం మందికి సంక్రమిస్తుందని తెలిపారు. తలనొప్పి, కండరాల నొప్పులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు.డాక్టర్లను సంప్రదిస్తే ప్రాథమిక వైద్యంతోనే మొదటి డెంగ్యూ ఫీవర్ తగ్గుతుందని తెలిపారు. సాధారణ జ్వరం మాత్రలు అందిస్తారని పేర్కొన్నారు. ఈ మాత్రలతో పాటు, తగిన విశ్రాంతి తీసుకుంటే సరిపోతుంది అని సూచించారు. రెండవ స్థాయి డెంగ్యూ హిమరైజటిస్ ఫీవర్ తక్కువ మందికి ఇది సంక్రమిస్తుంది. విపరీతమైన కడుపునొప్పి, విపరీతమైన వాంతులు, భరించలేని కీళ్ల నొప్పులు, ఒంటి నొప్పులు, కండ్లు తిరిగినట్లు అనిపించడం వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్లను సంప్రదించి, డాక్టర్ల సూచనల ప్రకారం వైద్య సేవలు పొందాలన్నారు. అవసరాన్ని బట్టి రోగిని ఆసుపత్రిలోని భర్తీ రోగుల చికిత్స విభాగంలో చేర్చుకుని వైద్య సేవలు అందించి వ్యాధిని పూర్తిగా నయం చేయడం జరుగుతుందని వెల్లడించారు.మూడవ స్థాయి డెంగ్యూ షాక్ సిండ్రోమ్ ఇది అతి తక్కువ మందికి సంక్రమిస్తుందని వెల్లడించారు. ఇది కొంత మేరకు ప్రమాదకరమని సూచించారు. రక్తస్రావం, రక్తనాళాల వ్యాకోచం, ఊపిరితిత్తులు, కడుపులో నీరు చేరడం, కాలేయం దెబ్బ తినడంతో బీపీకి (అల్ప రక్త పీడనానికి) గురై కళ్ళు తిరిగి పడిపోవడం వంటి లక్షణాలు కనిపిస్తాయని తెలిపారు. ఏమాత్రం నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో డాక్టర్లను సంప్రదించాలని కోరారు. ఐ.సీ.యూలో ఉంచి వైద్య సేవలు అందించవలసిన ఉంటుందని తెలిపారు. నిరంతరం డాక్టర్ల పర్యవేక్షణలో రోగికి వైద్య సేవలు అందించబడతాయని పేర్కొన్నారు. ఏది ఏమైనప్పటికీ ప్రతి ఒక్కరూ దోమల కాటుకు గురికాకుండా ఆరోగ్య జాగ్రత్తలు పాటించి, ఆరోగ్యాన్ని సురక్షితంగా ఉంచుకుంటారని ఆకాంక్షించారు.

## రాకపోకలు నిలిపివేత



**నారాయణపేట, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఊట్కూరు మండల కేంద్రంలోని ఊట్కూర్ చెక్ పోస్ట్ దగ్గర అలుగు నీరు భారీగా రావడం వలన నారాయణపేట నుండి మక్తల్ కు వెళ్లి వాహనాలను రాకపోక ఉట్కూర్ పోలీసులు తాత్కాలికంగా నిలిపివేశారు. మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మండల ప్రజలకు సూచించిన ఊట్కూర్ ఎస్ ఐ కృష్ణంరాజు.

## తాండూరులో పొంగి పొర్లుతున్న వాగులు వంకలు



**తాండూరు, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** తుఫాను కారణంగా గత మూడు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తుండడంతో తాండూరు నియోజకవర్గంలోని వాగులు, వంకలు పొంగి పొర్లుతున్నాయి. కొన్ని గ్రామాలకు రాకపోకలకు అంతరాయం కలిగింది. బషీరాబాద్ మండల పరిధిలోని జీవన్గి గ్రామ సమీపంలోని కాగ్ననది నిండి పరవళ్ళు పెట్టడంతో మహాదేవ లింగేశ్వర ఆలయ లింగాన్ని నీటి ప్రవాహం తాకింది. కొన్ని వ్యవసాయ పొలాల్లో నీరు ప్రవహించడంతో వ్యవసాయ పొలాలు చెరువులా తలపిస్తున్నాయి. కొన్ని గ్రామాలకు వెళ్ళే ప్రధాన రహదారుల పైన నీటి ప్రభావం అధికం కావడంతో తదితర గ్రామాలకు రాకపోకలు నిలిచాయి. దీంతో రైతులు, కూలీలు ఇబ్బందులకు గురి అయినారు. భారీ వర్షాలతో నీటి నిలువలు పెరగడంతో, భూగర్భ జలాలలో నీటి శాతం పెరుగుతుందని సంబంధిత అధికారులు తెలుపుతున్నారు.

## వరద ఉధృతికి... నీట మునిగిన పంట పొలాలు



**పెబ్బేరు, సెప్టెంబర్ 1 (నిఘా న్యూస్):** గత నాలుగు రోజులుగా కురుస్తున్న వర్షాలకు వస్తున్న వరద వదృత్తికి కృష్ణానది పరీవాహక ప్రాంత పంట పొలాలు నీట మునిగాయి. మండలంలోని నదీ పరివాహక ప్రాంతాలైనటువంటి రంగాపురం, పెంచికలపాడు, గుమ్మడం, యాపర్ల తదితర గ్రామాలలోని పంట పొలాలు నీట మునిగాయి. వరినారు మడులు,ఎదలు, కూరగాయల పంటల్లో నీరు చేరడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు.రంగాపురం పుష్కర ఘాట్ కృష్ణానది నీటి ఉధృతి ఆదివారం మరింత పెరుగుతుండడంతో నదీ పరీవాహక రైతులు పొలాల్లోనే నీరు తగ్గడానికి ఎక్కువ సమయం పడుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

### నీట మునిగిన పంట పొలాలు పర్యవేక్షించని వ్యవసాయాదికారి

పేబ్బేరు మండల గ్రామాలలో పలుచోట్ల కురుస్తున్న వర్షాలకు కంది పంట వేరుశనగ వరి పంటలు నీట మునిగాయి.ఇట్టి పొలాలను పేబ్బేరు మండల వ్యవసాయాదికారి కార్యాలయానికి అంకితమైపోయారు.నీట మునిగిన పొలాలను విచారించి అట్టి పొలాలకు నష్ట పరిహారం చెల్లించె విదంగా సాయపడాలని రైతులు కోరుతున్నారు. ఇప్పటికైనా వ్యవసాయాదికారి నిద్ర మత్తు వదిలి రైతుల సమస్యలను చూడాలని కోరారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com